www.navatelangana.com
నవతెలంగాణ
ఆదిలాబాద్, నిర్మల్, మంచిర్యాల
కుమురం భీం-ఆసిఫాబాద్
1
గురువారం 30 మార్చి 2023

టీడీపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

నవతెలంగాణ-కాగజ్‌నగర్

తెలుగుదేశం పార్టీ 41వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను బుధవారం కాగజ్‌నగర్‌లో ఘనంగా నిర్వహించారు. స్థానిక ఎన్టీఆర్ చౌరస్తాలో పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేశారు. ఈ సందర్భంగా పార్టీ ఆదిలాబాద్ పార్లమెంట్ అధ్యక్షులు జి.ఆనంద్ మాట్లాడుతూ 1982లో పార్టీని స్థాపించిన తొమ్మిది నెలల కాలంలోనే అధికారం చేపట్టిన పార్టీ తెలుగుదేశం పార్టీ అని అన్నారు. పేదలకు రూ. 2కే కిలో బియ్యం, పక్కా ఇల్లు, జనతా వస్త్రాలు ఇచ్చిన ఘనత ఎన్టీఆర్‌కే దక్కిందని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు పెరుగు ఆత్మారాం, జె రాజేష్, చల్లూరి శంకర్, గులాబ్‌రావు, దౌలత్‌కుమార్, ప్రభాకర్, సందీప్ పాల్గొన్నారు.

ఇసుక క్వారీని సందర్శించిన అధికారులు



నవతెలంగాణ-నస్పూర్

చెన్నూరులోని ఇసుక క్వారిని చీఫ్ సెక్యూరిటీ ఆఫీసర్ శశిధర్ రాజు, సీనియర్ సెక్యూరిటీ ఆఫీసర్ మురళీమోహన్‌తో కలిసి బుధవారం సందర్శించారు. సర్వేయర్ తిరుపతిని క్వారీలో సింగరేణి సంబంధించిన సరిహద్దులను అడిగి తెలుసున్నారు. అనంతరం చెన్నూర్ సమీపంలోని క్వార్టర్స్, ఇసుక యార్డ్, చెన్నూరు 1, 2 మైన్స్, శివలింగపురంలో సోలార్ పవర్ ప్లాంట్ పనుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో సీనియర్ ఇన్స్‌పెక్టర్ అజీమోద్దీన్ పాల్గొన్నారు.

పాత పింఛన్ పథకాన్ని పునరుద్ధరించాలి

● మంచిర్యాలలో బీమా ఉద్యోగుల నిరసన



నవతెలంగాణ-నస్పూర్

ఉద్యోగుల జీవన భద్రతను హరిస్తున్న కొత్త పింఛన్ విదానాన్ని రద్దు చేసి ప్రభుత్వరంగ బీమా సంస్థ ఉద్యోగులందరికీ పాత పింఛను పథకాన్ని పునరుద్ధరించాలని మంచిర్యాలలోని బీమా ఉద్యోగులు డిమాండ్ చేశారు. అఖిలభారత బీమా ఉద్యోగుల సంఘం పిలుపు మేరకు మంచిర్యాలలోని ఎల్ఐసీ ఆఫీసు ముందు బుధవారం నిరసన ప్రదర్శన చేపట్టారు. దశాబ్దాల తరబడి ప్రభుత్వ రంగ సంస్థలకు సేవ చేసిన ఉద్యోగుల పింఛన్ సొమ్మును స్టాక్ మార్కెట్‌లో పెట్టడం తీరని అన్యాయమేనని వారు విమర్శించారు. కుటుంబ పెన్షనర్లందరికీ బేసిక్ జీతంలో 30 శాతం కనీస పెన్షన్ చెల్లించాలని, ఎల్ఐసి, ఎల్ఐల ప్రైవేటీకరణ ప్రయత్నాలు విరమించుకోవాలని వారు నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఐసిఈయూ మంచిర్యాల శాఖ అధ్యక్షులు గోపి కష్ణ , సంయుక్త కార్యదర్శి చరణ్ కుమార్, కరీంనగర్ డివిజన్ సంయుక్త కార్యదర్శి ఆర్.రాజేశం, తిరుపతిరెడ్డి, సమత్ కుమార్, హిమశ్రీ, సోనీ, మౌనిక, సుష్మ సౌమ్య పాల్గొన్నారు.

మన ఊరు-మన చెట్లు పుస్తకావిష్కరణ



నవతెలంగాణ-దండేపల్లి

మండలంలోని వెలగనూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు రచించిన మన ఊరు-మన చెట్లు అనే పుస్తకాన్ని సర్పంచ్ బిల్లకూరి శంకరయ్య, ఎంపీటీసీ చుంచు మల్లవ్వ ప్రధానోపాధ్యాయురాలు గాయత్రి, నోడల్ అధికారి పర్వతి సత్యనారాయణ, రచయిత గోపగాని రవీందర్, పుస్తకావిష్కరణ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులలో ఎంతో సృజనాత్మకత దాగి ఉంటుందని వాటిని వెలికి తీయాల్సిన బాధ్యత గురువులపై ఉంటుందని ఆమె అన్నారు. వారిలో ఉన్న సృజనాత్మకతను వెలికి తీయడానికి కథలు, కవితలు ఉపయోగపడతాయని అన్నారు. ఈ సందర్భంగా వారు విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు. కాగా సాహితీవేత్త గోపగాని రవీందర్ వారికి సాహిత్యంలో మెలుకలు నేర్పించారు.

విద్యార్థులు ఉన్నత ఆశయాలను ఎంచుకోవాలి

నవతెలంగాణ-ఆసిఫాబాద్

విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఎంచుకోవాలని తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చాలని జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారిని మణెమ్మ సూచించారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆశ్రమ ఉన్నత బాలుర పాఠశాలలో బుధవారం నిర్వహించిన పాఠశాల వార్షికోత్సవ కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఎంచుకోవాలన్నారు. వాటిని సాధించడానికి అహర్నిశలు కృషి చేయాలన్నారు. తల్లిదండ్రులు ఎన్నో రకాల ఆశలు పెట్టుకుంటారని వారికి అనుకూలంగా లక్షాలను ఎంచుకోవాలన్నారు. విద్యతోపాటు అన్ని రంగాల్లో రాణించాలన్నారు. ఆశ్రమ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు పదో తరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించి పాఠశాలతో పాటు ఉపాధ్యాయులకు పేరు తీసుకురావాలన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఆటపాటలతో ఉత్సాహంగా వేడుకలను జరుపుకున్నారు. విద్యార్థులు చేసిన నృత్యాలు అందరిని ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో జీసీడీఓ శకుంతల, జిల్లా క్రీడల అధికారి మధుసూదన్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ధర్మారావు ఎస్ఎంసీ చైర్మన్ బండేరావు, హెచ్‌డబ్ల్యుఓ శ్రీనివాస్ పాల్గొన్నారు.

మోడల్ కళాశాలలో ఫేర్‌వెల్ డే వేడుకలు

నవతెలంగాణ-కాసిపేట

మండల కేంద్రంలోని తెలంగాణ మోడల్ కళాశాలలో బుధవారం ఇంటర్ విద్యార్థుల ఫేర్‌వెల్ డే వేడుకలు ప్రిన్సిపాల్ అందె నాగ మల్లయ్య అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటర్ సెకండ్ ఇయర్ విద్యార్థులకు ఇంటర్ ఫస్ట్ ఇయర్ విద్యార్థులు వీడ్కోలు పార్టీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముందుగా విద్యార్థులు కళాశాలతో ఉన్న తమ అనుబంధాన్ని, అనుభవాలను వివరించారు. అనంతరం తెలంగాణ మోడల్ కళాశాల ప్రిన్సిపాల్ అందె నాగ మల్లయ్య, ఎస్ఎంసీ చైర్మన్ కూకట్ల రాజేష్ మాట్లాడుతూ విద్యార్థులకు పలు సూచనలు చేయడంతో పాటు ఇష్టంతో చదువుకొని ఉన్నత స్థాయికి చేరాలని సూచించారు. చివరగా విద్యార్థులు చేసిన నృత్యాలు అందరినీ అలరించాయి.

శ్రీరాంపూర్‌లో కార్డెన్ సర్చ్

● 48 ద్విచక్ర వాహనాలు, 2 ఆటోలు సీజ్

నస్పూర్ : శ్రీరాంపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కొత్త రోడ్డు హనుమాన్ దేవాలయ సమీపంలో శ్రీరాంపూర్ సర్కిల్ ఇన్స్‌పెక్టర్ రాజు ఆధ్వర్యంలో బుధవారం నిర్బంధ తనిఖీలు చేశారు. ఈ తనిఖీల్లో ధ్రువపత్రాలు లేని 48 ద్విచక్ర వాహనాలను, రెండు ఆటోలను స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ ప్రజల భద్రత కోసమే, పట్టణ పరిసర ప్రాంతాల్లో ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యల్లో భాగంగా కార్డెన్ సర్చ్ నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రజలు పోలీసులకు సహకరించాలని కోరారు. అనుమానిత వ్యక్తులు సంచరించిన, గుర్తుతెలియని వాహనాలు, అనుమానస్పదంగా కనిపించినా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. కార్యక్రమంలో జైపూర్ ఎస్సై రామకృష్ణ, భీమారం ఎస్సై సుధాకర్ పాల్గొన్నారు.

పదో తరగతి విద్యార్థులకు అవగాహా

కాసిపేట : మండలంలోని దేవాపూర్ ఆశ్రమ పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు దేవాపూర్ ఎస్సై విజయేందర్ పరీక్షలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై విజయేందర్ మాట్లాడుతూ పదో తరగతి విద్యార్థులు కష్టంతో కాకుండా ఇష్టంతో చదవి పరీక్షలను మంచిగా రాయాలని సూచించారు. పరీక్షల విధానం, మార్కుల సాధనపై పలు సూచనలు, సలహాలు ఇచ్చారు.

పశు మిత్రల సమస్యలు పరిష్కరించాలి

● సీఐటీయు జిల్లా ప్రధాన కార్యదర్శి దుంపల రంజిత్ కుమార్



నవతెలంగాణ-నస్పూర్

పశు మిత్ర వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) ఆధ్వర్యంలో పశు మిత్రల సమస్యలు పరిష్కరించాలని బుధవారం ఎమ్మెల్యే దివాకర్‌రావుకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయు జిల్లా ప్రధాన కార్యదర్శి దుంపల రంజిత్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏమ్మెల్యేలకు, మంత్రులకు, అధికారులకు వేతనాలు పెంచిన ప్రభుత్వం, పశు మిత్రలకు వేతనం పెంచకుండా వెట్టి చాకిరీ చేయుంచుకోవడం చాలా దారుణమని, ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి వేతనం నిర్ణయం చెసి చెల్లించాలి అన్నారు. పశు మిత్ర వర్కర్స్ యూనియన్(సీఐటీయూ) జిల్లా అధ్యక్షురాలు ఇర్సుల్ల శ్రీలత మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతుల పశువులకు వైద్యం అందించడానికి, పాడి పరిశ్రమ కు మమ్మల్ని ఐకేపీ నుండి తీసుకొని ట్రేనింగ్ ఇచ్చారు కానీ కనీస వేతనం ప్రభుత్వం నిర్ణయం చేయకుండా గత 8 సంవత్సరాల నుండి ఉచితంగా సేవలు చేయించుకుంటున్నారని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షురాలు రాజేశ్వరి మల్లిక, మాణిశ్వరి, రవళి, రమదేవి , రేణుక, సంగీత, సంధ్య, మాధవి, లావణ్య పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌తోనే పేదల అభ్యున్నతి

● బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యే కోనేరు కోనప్ప



నవతెలంగాణ-జైనూర్

పోరాడి సాధించుకున్న స్వరాష్ట్ర పాలనలో బీఆర్ఎస్‌తోనే పేదల అభ్యున్నతి సాధ్యమని ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యే కోనేరు కొనప్ప అన్నారు. బుధవారం లింగాపూర్ మండలంలోని పిట్టగూడ గ్రామంలో నిర్వహించిన బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్‌పర్సన్ కోవలక్ష్మి, ఆసిఫాబాద్ ఎమ్మెల్యే ఆత్రం సక్కు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సాధించిన తెలంగాణలో అన్ని వర్గాల ప్రజలకు రాష్ట్ర ప్రభుత్వం న్యాయం చేస్తుందన్నారు. తెలంగాణ రాష్ట్రం సాధించినప్పటి నుంచి నేటి వరకు దేశంలో ఎక్కడా లేని విధంగా సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. రైతులకు రైతుబంధు, రైతుబీమా, కళ్యాణలక్ష్మి, షాదీముభారక్ లాంటి గొప్ప పథకాలను ప్రవేశపెట్టిందని గుర్తు చేశారు. రాష్ట్రంలో 10 జిల్లాలను 33 జిల్లాలుగా చేసి సుపరిపాలనను అందిస్తోందని, గాంధీజీ కళలు కన్న గ్రామ స్వరాజ్యం తేవటానికి తాండాలు, గూడాలను గ్రామ పంచాయతీలు చేసిందని అన్నారు. ప్రతి ఒక కార్యకర్త పార్టీ కోసం పనిచేసి అభివృద్ధి కోసం పోటీపడాలని ఆకాంక్షించారు. కార్యకర్తలు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు తమ గ్రామాల్లోని ప్రజలకు ప్రభుత్వం అందిస్తున్న పథకాలపై ప్రజలకు వివరించాలని తెలిపారు. 9 ఏండ్ల పాలనలో తెలంగాణ రాష్ట్రం దేశానికి ఆదర్శంగా నిలిచిన కేసీఆర్ పాలనను ప్రజలకు వివరించాలన్నారు. అనంతరం కార్యకర్తలు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు తమ సమస్యలను ఎమ్మెల్యేలు, జడ్పీ చైర్‌పర్సన్ దృష్టికి తీసుకెళ్లారు. రాబోయే రోజుల్లో తమవంతు కృషి చేస్తామని కార్యకర్తలకు భరోసా కల్పించారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కనక యాదవరావు, జిల్లా జడ్పీ కోఆప్షన్ సభ్యుడు సయ్యద్ అబూతాలిబ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఆత్రం భగవంత్‌రావు, లింగాపూర్ ఎంపీపీ అడె సవిత ప్రేమ్, జడ్పీటీసీ అడె రక్కాబాయి లక్కానాయక్, వైస్ ఎంపీపీ ఆత్మారాం నాయక్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు ఆత్రం అనిల్ పాల్గొన్నారు.

ఏప్రిల్ 2న జైనూర్‌లో ఆత్మీయ సమ్మేళన సభ

బీఆర్ఎస్ మండల స్థాయి ఆత్మీయ సమ్మేళనాన్ని ఏప్రిల్ 2న మండలకేంద్రంలో నిర్వహించ నున్నట్టు ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యే కోనేరు కోనప్ప తెలిపారు. జైనూర్ మండల కేంద్రంలో నిర్వహించే ఆత్మీయ సమ్మేళన సభ స్థలాన్ని బుధవారం జడ్పీ చైర్‌పర్సన్ కోవ లక్ష్మి, జడ్పీ కోఆప్షన్ సభ్యుడు అబుతాలిబ్‌లతో కలిసి పరిశీలించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలిపారు. మండలకేంద్రంలో డబుల్‌బెడ్‌రూం ప్రాంతంలో ఉన్న ఖాళీ స్థలం వద్ద ఈ సభను నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఆదివారం నిర్వహించే సమ్మేళన సభకు మండలంలోని 26 గ్రామ పంచాయతీల ఎంపీపీ, వైస్ ఎంపీపీ, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. ప్రతి గ్రామంలో ప్రభుత్వ హయాంలో అమలుచేస్తున్న పథకాలను ప్రజలకు వివరించాలని కోరారు. బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడిగా మండలానికి తొలిసారిగా రావడంతో బీఆర్ఎస్ శ్రేణులు శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఎంపీపీ కుమ్ర తిరుమల విశ్వనాథ్, వైస్ ఎంపీపీ చిర్లె లక్ష్మణ్ యాదవ్, సహకార సంఘం చైర్మన్ కొడప హన్నూపటేల్, స్థానిక సర్పంచ్ మెస్రం పార్వతి లక్ష్మణ్, ఎంపీటీసీ కుమ్ర భగవంత్‌రావు, సర్పంచ్‌లు కుమ్ర శ్యాంరావు, బీఆర్ఎస్ నాయకులు మెస్రం అంబాజీ, మాజీ ఎంపీపీ కొడప విమల ప్రకాష్, నాయకులు హైదర్, మజర్, లచ్చు, షేక్ అబ్బు, సతీష్, ఉప సర్పంచ్ కేంద్రె సమాధన్ పాల్గొన్నారు.

మిషన్ భగీరథ నల్ల కనెక్షన్ ఇవ్వాలి



నవతెలంగాణ-నస్పూర్

కలెక్టర్, ఎమ్మెల్యేల క్యాంపు కార్యాలయాల్లో మిషన్ భగీరథ నల్ల కనెక్షన్ ఇవ్వాలని బుధవారం జిల్లా కలెక్టర్ బాధావత్ సంతోష్‌కు ఆమ్ ఆద్మీ పార్టీ నాయకులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మిషన్ భగీరథ నీటిని రాష్ట్ర మంతట అందరికి ఇస్తున్నామని ఆర్భాటంగా ప్రచారం చేస్తోందనికాని మంచిర్యాల కలెక్టర్, ఎమ్మెల్యేల క్యాంప్ కార్యాలయంలో ఇంతవరకు పైప్ లైన్ కుడా వేయలేదని ముందుగా ఈ కార్యాలయాల్లో కనెక్షన్ ఇచ్చి కలెక్టర్ తో సహ అధికారులు, ప్రజాప్రతినిధులందరు మిషన్ భగీరథ నీరు తాగాలని అన్నారు. అధికారులూ ప్రజా ప్రతినిధులు సమావేశాలలో మినరల్ వాటర్ బాటిల్స్ తాగడం అపేసి మిషన్ భగీరథ నీటినీ తాగి ప్రజలకూ బరోసా కల్పించాలని అన్నారు. మిషన్ భగీరథ కనెక్షన్స్ తొంబై ఐదు శాతం జిల్లాలో అన్ని ఇండ్లకు ఇచ్చామని చెప్పుకుంటున్న ఎమ్మెల్యేలు ముందుగ వారి ఇండ్లకు మిషన్ భగీరథ కనెక్షన్స్ పెట్టుకోవాలన్నారు. జిల్లా కలెక్టర్, ప్రజాప్రతినిధులు మిషన్ భగీరథ నీటిని తాగే విధంగా జిల్లా కలెక్టర్ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ కార్యాలయంలో మినరల్ వాటర్, ప్యూరిఫైడ్ వాటర్‌ని అనుమతించవద్దని కోరారు. జిల్లాలో పూర్తికాని మిషన్ భగీరథ పనులు వెంటనే చేపట్టి ప్రభుత్వం తరపున ఒక్క నీళ్ళ ట్యాంకర్ కూడా రోడ్డు ఎక్కకుండా చూడాలని కోరారు. కార్యక్రమంలో ఆమ్ ఆద్మీ పార్టీ జిల్లా సీనియర్ నాయకులు నల్ల నాగేంద్రప్రసాద్, మంచిర్యాల నియోజకవర్గ కోఆర్డినేటర్ నయీం పాషా, నాయకులు రాజేందర్, విజయ్, శ్రీకాంత్, మున్నా ,కళ్యాణ్ పాల్గొన్నారు.

అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు



నవతెలంగాణ-పెంచికల్‌పేట్

మండలకేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం వీడ్కోలు సమావేశాన్ని ఎలుకపెల్లి సర్పంచ్ గణపురం కావ్య, జడ్పీటీసీ సముద్రాల సరిత, ఎంపీడీఓ గంగాసింగ్, తహసీల్దార్ సరిత, సర్పంచ్‌లు శ్రీనివాస్, సుధాకర్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు భానుప్రకాష్, ఎస్ఎంసీ చైర్మన్ పోశన్న ఉపాధ్యాయులతో కలిసి వీడ్కోలు సమావేశాన్ని ప్రారంభించారు. అనంతరం విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని అలరించాయి. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ విద్యార్థి దశలోనే క్రమశిక్షణను అలవరుచుకోవాలని, ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, ఒత్తిడి లేకుండా పదో తరగతి పరీక్షలకు హాజరుకావాలని సూచించారు. గతేడాది పదో తరగతిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థికి సర్పంచ్ గణపురం కావ్య రూ.2016 ప్రోత్సాహక బహుమతి అందజేశారు. కార్యక్రమంలో ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు ప్రసాద్, గ్రామస్తులు చౌదరి తిరుపతి, నగునూరి శ్రీనివాస్, సముద్రాల రాజన్న, సిరిపురం నాగేష్, నాందేవ్ పాల్గొన్నారు.

ఉత్సాహంగా పది విధ్యార్థుల వీడ్కోలు

దండేపల్లి : మండలం వెల్గనూర్‌లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విధ్యార్థులకు వీడ్కోలు సమావేశం బుధవారం ఘనంగా నిర్వహించారు. తొమ్మిదవ తరగతి విద్యార్థులు పదవ తరగతి విద్యార్థులకు వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు గాయత్రి మాట్లాడుతూ విద్యార్థులు పట్టుదలతో చదివితే విజయం సాధించవచ్చని, తల్లిదండ్రుల ఆశయాలు నెరవేర్చవచ్చున్నారు. ఇష్టపడి చదివి మంచి భవిష్యత్తు సాధించుకోవాలని కోరారు. సీనియర్ విద్యార్థులు మంచి ఫలితాలు సాధించి, జూనియర్ విద్యార్థులకు స్పూర్తిగా నిలవాలన్నారు. పదో తరగతి పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించాలని సూచించారు. అనంతరం విద్యార్థుల తమ అనుభవాలు, ఉపన్యాసాలు తోటి విద్యార్థులతో పంచుకున్నారు. ముగింపులో విద్యార్థులు చేసిన పాటలు, నృత్యాలతో పాఠశాలలో సందడి నెలకొంది.

ఏప్రిల్ 5న ఛలో ఢిల్లీని విజయవంతం చేయండి



నవతెలంగాణ-జైనూర్

ఛలో ఢిల్లీ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి రాజేందర్ అన్నారు. బుధవారం మండలకేంద్రంలో ప్రభుత్వ ఆస్పత్రిలో ఆశావర్కర్లతో కలిసి కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం గత 8 ఏండ్లుగా దేశంలో అమలుచేస్తున్న కార్పొరేట్ మతోన్మాదానికి అనుకూల విధానాలను, రైతు కార్మిక వ్యతిరేక విధానాలను తక్షణమే విరమించాలని డిమాండ్ చేశారు. కార్మికుల హక్కు, చట్టాల రక్షణ, నాలుగు లేబర్ కోడ్‌లు రద్దు, విద్యుత్ సవరణ బిల్లులను ఉపసంహరించుకోవాలని తెలిపారు. మహాత్మాగాంధీ ఉపాధిహామీ చట్టాన్ని ప్రత్యేక బడ్జెట్ కేటాయించి పనిచేసే కూలీలకు రూ.2 రెండు వేలు పెంచి రూ.600 చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం ఒకేసారి రుణమాఫీ చేయడం, 60 ఏండ్లకు పైబడిన వారికి పింఛన్ అమలుచేయాలని డిమాండ్ చేశారు. ఏప్రిల్ ఐదో తేదీన ఢిలీల్లో నిర్వహించే కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి జిల్లాలోని కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని కోరారు. కార్యక్రమంలో ఆశావర్కర్లు ప్రేమల, మీరాబాయి, లక్ష్మి, అర్చన, సులోచన, సంధ్య పాల్గొన్నారు.

రెండవ సారి బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా సతీష్

నవతెలంగాణ-ఆసిఫాబాద్

ఆసిఫాబాద్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా భువనగిరి సతీష్ బాబు మరోసారి ఎంపికయ్యారు. కోర్టు ఆవరణలోని బార్ అసోసియేషన్ కార్యాలయంలో సీనియర్ న్యాయవాది పీసీ జైన్ ఎన్నికల అధికారిగా వ్యవహరించగా ఎన్నికలు నిర్వహించారు. బార్ అసోసియేషన్‌లో మొత్తం 43 ఓట్లు ఉండగా 38 ఓట్లు పోలైనట్లు అధికారులు తెలిపారు. వీటిలో సతీష్ బాబుకు 25 ఓట్లు రాగ ప్రత్యర్థి రవీందర్‌కు 13 ఓట్లు వచ్చి 12 ఓట్ల తేడాతో సతీష్ బాబు అధ్యక్షునిగా గెలుపొందారు. ప్రధాన కార్యదర్శిగా రాపర్తి రవీందర్ ఉపాధ్యక్షుడిగా మహమ్మద్ మునీర్ గెలుపొందారు. అనంతరం కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యవర్గంలో జాయింట్ సెక్రటరీగా మౌలికర్ శ్రీనివాస్, కోశాధికారిగా మంతెన చరణ్ తేజ, లైబ్రరీ సెక్రటరీగా ధీరజ్ భౌమిక్, స్పోర్ట్స్ అండ్ కల్చరల్ సెక్రెటరీగా ఉస్మాన్, లేడీస్ రిప్రజెంటేటివ్‌గా రాపర్తి గాయత్రి, చీఫ్ అడ్వైజర్లుగా ఎం.సురేష్, టి.సురేష్, జగన్మోహన్ రావు, వెంకటేశ్వర్లు, రవీందర్ రెడ్డి, పీసీ జైన్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం చేయగా, అడ్వకేట్ల సమస్యల పరిష్కారం కోసం తనవంతు కషి చేస్తానని మరోసారి అవకాశం ఇచ్చిన ప్రతి ఒక్కరికి అధ్యక్షుడు సతీష్ బాబు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం సీనియర్ న్యాయవాది పీసీ జైన్ ఎన్నికల అధికారిగా వ్యవహరించిన వ్యక్తిని సన్మానించారు.

'కస్తూర్బా'లో అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు

నవతెలంగాణ-కాగజ్‌నగర్

కాగజ్‌నగర్‌లోని కస్తూర్బా గాంధీ విద్యాలయ వార్షికోత్సవంతో పాటు పదో తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని అలరించాయి. విద్యాలయం స్పెషల్ అధికారి జ్యోతి అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎంఈఓ భిక్షపతి మాట్లాడుతూ పదో తరగతిలో వంద శాతం ఉత్తీర్ణత దిశగా కృషి చేయాలని అన్నారు. సమగ్ర శిక్ష తెలంగాణ జిల్లా కోఆర్డినేటర్ జంబోజు సత్తయ్య మాట్లాడుతూ మహిళా సాధికారతతో బాలికలు ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో భట్టుపెల్లి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయలు టి.నాగేశ్వర్‌రావు, పీఆర్‌టీయూటీఎస్ రాష్ట్ర అసోషియేట్ అధ్యక్షులు పర్శ చంద్రశేఖర్, మండల అధ్యక్షులు ఎనగంటి భిక్షపతితో పాటు విద్యాలయం సీఆర్‌టీలు, పీజీసీఆర్‌టీలు, పేరేంట్స్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

రేపు వారసంత వేలంపాట

నవతెలంగాణ-బెజ్జూర్

బెజ్జూర్ వారసంత వేలంపాటను ఈ నెల 31న గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఉదయం 10 గంటలకు నిర్వహించనున్నట్టు పంచాయతీ కార్యదర్శి తుకారాం బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ వేలంలో పాల్గొనే వారు రూ.5 వేలు ధరావత్ చెల్లించి పాల్గొనాలని తెలిపారు. ఆసక్తిగలవారు హాజరుకావాలని కోరారు.

సమీక్షా సమావేశం

నవతెలంగాణ-కాసిపేట

మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం ఎంపీడీఓ ఎంఏ అలీం కార్యదర్శులు, ఈజీఎస్ సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సంధర్భంగా గ్రామ పంచాయతీల్లో చేపడుతున్న అభివృద్ధి పనుల వివరాలు, పని తీరును అడిగి తెలుసుకున్నారు. ఈజీఎస్ పనుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. పనులను ఎప్పటికప్పుడు పూర్తి చేయాలని సూచించారు. గ్రామ పంచాయతీల్లో చేపట్టే, పనులపై సలహాలు, సూచనలు చేశారు. కార్యక్రమంలో ఎంపీఓ నాగరాజు పాల్గొన్నారు.

వాలీబాల్ టోర్నమెంటు విజేత మురళీగూడ

నవతెలంగాణ-పెంచికల్‌పేట్

పోలీసులు మీకోసం ఆధ్వర్యంలో నిర్వహించిన వాలీబాల్ టోర్నమెంటులో విజేతగా మురళీగూడ జట్టు, రన్నరఫ్‌గా కమ్మర్‌గాం జట్టు, తృతీయ బహుమతి ఎలుకపెల్లి జట్టుకు కాగజ్‌నగర్ డీఎస్పీ కరుణాకర్ ట్రోఫీతో పాటు నగదును మొదటి బహుమతి రూ.10 వేలు, రెండో బహుమతి రూ.7 వేలు, మూడో బహుమతి రూ.5 వేలను అందజేశారు. క్రీడాకారులకు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడల్లో గెలుపోటములు సహజమని, యువకుల ఆటలతో పాటు చదువులో రాణించాలని, క్రీడాస్ఫూర్తిని ప్రదర్శించాలన్నారు. యువకులు చెడు వ్యసనాలకు లోనుకాకుండా క్రీడల్లో పాల్గొనాలని, క్రీడలతో మానసికోల్లాసంతో పాటు శారీరక వ్యాయామం, ఏకాగ్రతను పొందుతారన్నారు. టోర్నమెంటు నిర్వహణకు మండలంలోని ప్రజా ప్రతినిధులు సహకరించడం సంతోషకరమన్నారు. ఈ సందర్భంగా పెంచికల్‌పేట్ ఎస్సై విజయ్, డీఎస్పీ కరుణాకర్, సీఐ నాగరాజు, ఎంపీడీఓ గంగాసింగ్‌తో పాటు మండలంలోని ప్రజా ప్రతినిధులను శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు సంజీవ్, సర్పంచ్‌లు పొరిశెట్టి ఈశ్వరి, జాజిమొగ్గ శ్రీనివాస్, పాలె సుధాకర్, మధునయ్య, చంద్రమౌళి, ఉప సర్పంచ్ రమేష్ పాల్గొన్నారు.

చెత్త రహిత పట్టణంగా తీర్చిదిద్దాలి

కాగజ్‌నగర్ : కాగజ్‌నగర్ పట్టణాన్ని చెత్త రహిత పట్టణంగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలని మున్సిపల్ కమిషనర్ అంజయ్య సూచించారు. బుధవారం కాగజ్‌నగర్ పట్టణంలో స్వచ్ఛోత్సవ్-2023 ర్యాలీ నిర్వహించారు. పలు పాఠశాలల విద్యార్థులతో నిర్వహించిన ఈ ర్యాలీని ఉద్దేశించి కమిషనర్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎన్విరాన్‌మెంటల్ ఇంజనీర్ డి ప్రణీల్, శానిటరీ ఇన్స్పెక్టర్లు బి శ్రీనివాస్, ఎం శంకర్, సిబ్బంది, స్వయం సహాయక సంఘాల మహిళలు పాల్గొన్నారు.

ఉద్యోగ నియామకాలపై విద్యార్థులకు అవగాహన

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్



ఆదిలాబాద్ పట్టణంలోని ప్రభుత్వ సైన్స్ డిగ్రీ కళాశాలలో 'అగ్నిపథ్ స్కీము' కు సంబంధించిన అగ్నివీర్ వాయు (ఇండియన్ ఎయిర్ ఫోర్స్) ఉద్యోగ నియామకాలపై విద్యార్థులకు బుధవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి కెరీర్ గైడెన్స్, ప్లేస్మెంట్ విభాగ కోఆర్డినేటర్ డాక్టర్ ఎం.నర్సింగ్ రావు హాజరై ఉద్యోగాల ప్రాముఖ్యత, పరీక్షా విధానంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి ప్రిన్సిపల్ జాకీర్ హుస్సేన్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పదో తరగతి విద్యార్థులకు పరీక్షా ప్యాడ్‌ల పంపిణీ

నవతెలంగాణ-ఖానాపూర్

పదో తరగతి పరీక్ష రాసే విద్యార్థులకు బుధవారం గ్రేటర్ అట్లాంటా తెలంగాణ సొసైటీ ఆధ్వర్యంలో విద్యార్థులకు పరీక్ష ప్యాడ్‌లు, కంపాక్స్ బాక్స్‌లు, పెన్నులను పంపిణీ చేశారు. ఖానాపూర్‌తో పాటు మండలంలోని రాజుర, సుర్జాపూర్, బీర్నంది, సత్తెనపల్లి, కేజీబీవీ మస్కాపూర్ జెడ్పీఎస్ఎస్ పాఠశాలలో చదువుతున్న సుమారు 106 మంది విద్యార్థులకు ప్రోత్సాహకంగా పరీక్షా ప్యాడులు, కంపాక్స్ బాక్స్ పెన్నులను గ్రేటర్ అట్లాంటా తెలంగాణ సొసైటీ తరఫున వింజమర విజయ కుమార్ సోదరుడు రాజ్ కుమార్ మిత్రులు సాయికృష్ణలు అందజేశారు. అంతేకాకుండా పదో తరగతిలో మొదటి టాపర్‌కు రూ. పదివేలు, రెండో టాపర్‌కు రూ.5వేలు అందజేస్తామని తెలిపారు. మిగతా గ్రామాల్లో ఉన్న పదో తరగతి విద్యార్థులకు టాపర్‌కు రూ.5వేలు, రెండో బహుమతిగా రూ.2వేల 500ల నగదును అందజేస్తామని ఆ సంస్థ నిర్వాహకులు తెలిపారు.

వేసవి కాలంలో జాగ్రత్తలపై గ్రామంలో ర్యాలీ



నవతెలంగాణ-కడెం

వేసవి కాలంలో ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై బుధవారం మండలంలోని నచ్చన్ఎల్లాపూర్ గ్రామంలో సర్పంచ్ బొడ్డు గంగన్న ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ఇంటి నుంచి బయటకు వెళ్లేటపుడు తలకు రక్షణగా టోపి లేదా గొడుగు వాడాలని అన్నారు. ఎక్కువగా నీరు, మజ్జిగ, వంటి ద్రవ పదార్థాలు తాగుతూ ఉండాలని అన్నారు. సాధ్యమైనంత వరకు ఉదయం సాయంత్రం సమయంలో మాత్రమే ప్రయాణాలు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మనోజ్, కిషన్ నాయక్, కారోబారి మహేందర్, స్పందన స్వచ్ఛంద సంస్థ కోఆర్డినేటర్ శ్రీనివాస్, అంబేద్కర్ సంఘం అధ్యక్షులు ప్రభాకర్ పాల్గొన్నారు.

31న ఖానాపూర్ వారసంత వేలం

నవతెలంగాణ-ఖానాపూర్‌టౌన్

ఖానాపూర్ పురపాలక సంఘం వారసంత నిర్వాహణకు గాను ఈనెల 31న వేలం వేయనున్నట్టు కమీషనర్ రత్నాకర్‌రావు బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆసక్తిగలవారు పురపాలక కమీషనర్ పురపాలక సంఘం పేరుమీద రూ.ఒక లక్ష డీడీ రూపంలో చెల్లించి, సదరు డీడీని ఈనెల 30న కార్యాలయంలో అందజేయాలని తెలిపారు.

బార్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక

- అసోసియేషన్ అధ్యక్షులుగా ఎన్రాల నగేష్

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

ఆదిలాబాద్ బార్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని బుధవారం ఎన్నుకున్నారు. అధ్యక్షా, ఉపాధ్యక్ష, పదవులకు ఎన్నికలు నిర్వహించగా మిగిలిన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. బుధవారం ఉదయం నుండే ఎన్నిక ప్రక్రియ ప్రారంభమైన నేపథ్యంలో న్యాయవాదులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఎన్నికల అధికారిగా అశోక్ రెడ్డి వ్యవహరించారు. సాయంత్రం సమయానికి ఎన్నికల ఫలితాలు వెలువడ్డాయి. అసోసియేషన్ అధ్యక్షులుగా ఎన్రాల నగేష్ ఉపాధ్యక్షులుగా చంద్రకాంత్ చౌదరిలు విజయం సాధించారు. ప్రధాన కార్యదర్శిగా చందు సింగ్, జాయింట్ సెక్రటరీ సుధీర్ కుమార్, ట్రెజరర్ రమణయ్యలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

151 ఎడ్లబండ్లతో శోభయాత్ర

నవతెలంగాణ-ఉట్నూర్

సీతారాముల కళ్యాణం గురువారం జరుగనున్న నేపథ్యంలో బుధవారం 151 ఎడ్లబండ్లపై వివాహానికి పందిరికి పొరకతో శోభయాత్రను నిర్వహించారు. బ్యాండు మేళాలతో స్థానిక పాత బస్టాండ్ నుంచి పాత ఉట్నూర్‌లోని రామ్ మందిరం వరకు ఈ యాత్ర కొనసాగింది. అంతకుముందు శోభయాత్ర పూజకై జెడ్పీ చైర్మెన్ రాథోడ్ జనార్థన్ పాల్గొని పూజ చేశారు. అనంతరం రామాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రముఖులు, నాయకులు రితేష్ రాథోడ్, హిందు ఉత్సవ సమితి అధ్యక్షుడు అరికిల్ల అశోక్, నాయకులు శేషరావ్ రాథోడ్, గోపాల్, రాం చందర్, సాడిగే రాజ గోపాల్, శ్రీనివాస్, మల్లికార్జున్‌రెడ్డి, శ్యామ్‌సుందర్, మధుకర్ చారి, దావుల రమేష్, కొండేరి రమేష్, ఉత్సవ కమిటీ సభ్యులు, భక్తులు ఉన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం ఐటీఐ విద్యార్థులకు శాపం

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

గ్రామీణ ప్రాంతాలలోని యువతకి ఉపాధి అవకాశాలు కల్పించాలనే ఉద్దేశంతో ఏర్పాటు చేసిన ఐటీఐ కళాశాల పట్ల రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యంతో విద్యార్థులకు శాపంగా మారిందని బీజేపీ రాష్ట్ర నాయకురాలు సుహాసిని రెడ్డి ఆరోపించారు. ఈ సందర్భంగా బుధవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణా సంస్థను ఆమె సందర్శించి సిబ్బందిని, విద్యార్థులతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సుహాసినిరెడ్డి మాట్లాడుతూ ఐటీఐ కోసం కేంద్రం నుండి వచ్చిన నిధులను దారి మళ్లించి విద్యార్థుల నోట్లో మట్టి కొడుతున్నారని ఆరోపించారు. ఇక్కడ కేవలం 30 శాతం బోధనా సిబ్బంది మాత్రమే ఉన్నారని, వృత్తి నైపుణ్యం పెంపొందించే పరికరాలు కూడా లేవని, విద్యార్థులకు నెల నెలా ఇచ్చే స్టైపెండ్ కూడా గత కొంత కాలంగా ఇవ్వడం మానేశారని అన్నారు. మూత్రశాలలు లేక విద్యార్థినులు ఇబ్బంది పడుతున్నారని, అరకొర సౌకర్యాల వల్ల ప్రతి ఏటా విద్యార్థుల సంఖ్య తగ్గిపోతుందని తెలిపారు. ఇప్పటికైనా స్థానిక ఎమ్మెల్యే స్పందించి రాష్ట్ర ప్రభుత్వం ద్వారా నిధులు మంజూరు అయ్యేలా చూడాలని డిమాండ్ చేశారు. ఆమె వెంట నాయకులు గన్నోజి విజయ్ కుమార్, శివయ్య తాటి సతీష్, సతీష్ రెడ్డి, వెంకట్ రెడ్డి, సర్దార్, అశాంత్, రాము ఉన్నారు.

ఘనంగా టీడీపీ ఆవిర్భావ దినోత్సవం



నవతెలంగాణ-ఆదిలాబాద్ అర్బన్

జిల్లా కేంద్రంలో తెలుగుదేశం పార్టీ 41వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఆ పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. బుధవారం స్థానిక ఎన్టీఆర్ చౌక్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన ఎన్టీఆర్ విగ్రహానికి ఆ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి అల్లూరి రాజారెడ్డి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ముందుగా పార్టీ పట్టణ అధ్యక్షులు ఎండి రఫీక్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి అల్లూరి రాజారెడ్డి మాట్లాడుతూ పేదవారు ఆకలితో అలమటిస్తున్న రోజుల్లో పేదవారి కష్టాలను చూసి చలించి ప్రజల కష్టాలను తీర్చాలని నందమూరి తారక రామారావు 1982 మార్చి 29న తెలుగుదేశం పార్టీని స్థాపించారని గుర్తు చేశారు. తమ నాయకుడు కూడు, గూడు, గుడ్డ నినాదంతో సుమారు 9 నెలల్లోపే అధికారం చేపట్టి రూ. 2 కే కిలో బియ్యం, పక్కా ఇల్లు, జనతా వస్త్రాలు అందించారని పేర్కొన్నారు. తెలంగాణాలో పటేల్, పట్వారీ వ్యవస్థను రూపుమాపి మండల వ్యవస్థ ఏర్పాటుతో ప్రజల వద్దకే పాలనను తీసుకొచ్చారని కొనియాడారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు పెద్ద పీట వేసిన పార్టీ తెలుగుదేశం పార్టీ అని దొరల పాలన, గడీల పాలనతో ప్రజలు విలవిలాడుతున్నారని ఆరోపించారు. మళ్లీ రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ రాజ్యం రావాలని ప్రజలు కోరుకుంటున్నారని వివరించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు సి.భూమన్న, జి.ఒమన్న, సంతోష్‌రెడ్డి, గంగారెడ్డి, షేక్ హైమద్, పి. ప్రభాకర్, ఎం.బుచ్చన్న, జె.సుభాష్, బాను రాజేశ్వర్‌రావు, రేసు పోతారెడ్డి, ఎన్.పెంటన్న, సురేందర్ లాండ్గే పాల్గొన్నారు.

జన చైతన్య యాత్ర

ముగింపు సభకు సీపీఐ(ఎం) నాయకులు



నవతెలంగాణ-ఆదిలాబాద్ అర్బన్

సీపీఐ(ఎం) పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన జనచైతన్య యాత్ర ముగింపు బహిరంగ సభ బుధవారం హైదరాబాద్‌లోని ఇందిరా పార్క్ ధర్నా చౌక్‌లో జరుగనున్న నేపథ్యంలో సభకు సీపీఐ(ఎం) పార్టీ జిల్లా కార్యదర్శి దర్శనాల మల్లేష్ ఆధ్వర్యంలో పార్టీ నాయకులు బుధవారం ఉదయాన్నే బయలు దేరి వెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీపీఐ(ఎం) పార్టీ గత 15 రోజులుగా రాష్ట్రవ్యాప్తంగా జనచైతన్య యాత్ర కార్యక్రమాలను నిర్వహించిందని అన్నారు. మార్చి 23న జిల్లా కేంద్రంలో గొప్ప బహిరంగ సభతో జన చైతన్య యాత్రను ప్రారంభించిన విషయాన్ని గుర్తు చేశారు. హైదరాబాద్‌లోని ఇందిరా పార్క్ ధర్నా చౌక్‌లో బుధవారం వేలాది మందితో బహిరంగ సభ ముగుస్తుందని తెలిపారు. జన చైతన్య యాత్రకు ప్రజలు నీరాజనాలు పలికారని తెలిపారు. జిల్లాతో పాటు ఇతర జిల్లాలలో సాగిన జన చైతన్య యాత్రలో ప్రజలు వేలాదిగా పాల్గొని, బీజేపీ విధానాలను వ్యతిరేకిస్తూ స్పందించారని పేర్కొన్నారు. నరేంద్ర మోడీ ప్రభుత్వం అంబానీ, ఆధానీలను పెంచి పోషించే ప్రయత్నం చేస్తుందని మండిపడ్డారు. అంతేకాదు ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తూ ప్రశ్నించే గొంతుకలను అణచివేస్తుందని అన్నారు. ప్రశ్నించే వారిపై కేసులు బనాయించడం, వేధింపులకు గురి చేయడం, జైళ్లల్లో నిర్బంధించడం చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రతిపక్ష నాయకుడైన రాహుల్ గాంధీ పార్లమెంటు సభ్యత్వాన్ని రద్దు చేశారని దాన్నిబట్టి బీజేపీ ప్రజాస్వామ్యాన్ని ఎలా ఖూనీ చేస్తుందో అర్థం చేసుకోవచ్చని అన్నారు. రాజ్యాంగం కల్పించిన స్వేచ్ఛ సౌభ్రాతృత్వాల కోసం పోరాడాల్సిన అవసరం ఉందని గుర్తు చేశారు. రాజ్యాంగం స్థానంలో మనుధర్మాన్ని అమలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. యువత రాజ్యాంగ పరిరక్షణ కోసం ఉద్యమించాలని, భవిష్యత్తులో తమ పార్టీ అటువంటి పోరాటాలకు సిద్ధమవుతుందని స్పష్టం చేశారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం మతోన్మాద చర్యలకు వ్యతిరేకంగా సామజిక న్యాయం, రాజ్యాంగ పరిరక్షణ, యువత ఉపాధి, కార్పొరేట్ అనుకూల విధానాలు విడనాడాలని దేశ కార్మిక వర్గం కొట్లాడి సాధించుకున్న హక్కులు రక్షించుకోవడానికే తమ పార్టీ జనచైతన్యయాత్రను చేపట్టిందని తెలియజేశారు. ఈ ముగింపు సభకు వెళ్లిన వారిలో సీపీఐ(ఎం) పార్టీ సీనియర్ నాయకులు బండి దత్తాత్రి, జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు పూసం సచిన్, అన్నమొల్ల కిరణ్, జిల్లా నాయకులు బొజ్జ ఆశన్న, ముకినేపల్లి గంగన్న, ఆర్.సురేందర్, బైరి సోమేష్, లలిత, పొచ్చక్క, శకుంతల, పోసాని, సునీత, విష్ణు, ఆత్రం నగేష్, కోట్నక్ సక్కు, ధొనిపెల్లి స్వామి, జి.స్వామి, డి .వెంకన్న ఉన్నారు.

కొలాంగూడ గ్రామాన్ని సందర్శించిన కలెక్టర్



నవతెలంగాణ-కడెం

కొలాంగూడ గ్రామాన్ని బుధవారం జిల్లా కలెక్టర్ వరుణ్‌రెడ్డి సందర్శించారు. గ్రామంలో నడుచుకుంటూ వెళ్లి సమస్యలను అడిగితెలుసుకున్నారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ భవనాన్ని సందర్శించారు. అనంతరం గ్రామస్తులతో మాట్లాడుతూ వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో తాగునీటికి చాలా ఇబ్బందులు పడుతున్నామని నీటి సమస్య తీర్చాలని కోరారు. గ్రామాల్లో ఉన్న సమస్యలు అన్ని తీరుస్తామని చెరువుల నుండి పైప్ లైన్ ఏర్పాటు చేసి ట్యాంక్‌ల ద్వారా నీటిని అందించేందుకు చర్యలు చేపడతామని తెలిపారు. గ్రామాల్లో అన్ని రకాల కూరగాయాలు, పండ్లు, ఆకుకూరలు, తదితర వాటిని పండించాలని, పోషక విలువలతో కూడిన మంచి ఆహారం తినడం వలన ఆరోగ్యంగా ఉండవచ్చని, అందుకు గ్రామాల్లో, ప్రతి గ్రామంలో కేంద్రాల్లో కిచెన్ షెడ్ ఏర్పాటు చేయాలని అన్నారు. ఐటీడీఏ ట్రైబల్ వెల్ఫేర్ కింద అనారోగ్యంతో బాధ పడుతున్న మహిళలకు రూ.50వేలు అందజేస్తామని అన్నారు. అందుకు సంబంధించిన దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. స్త్రీనిధి నుండి గొర్రెల పెంపకం కొరకు రూ.73 వేలు లోన్ ద్వారా ఇవ్వడం జరుగుతుందని దీనిని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. మొక్కలను పెంచి మంచి వాతావరణాన్ని ఏర్పాటు చేయాలని తెలిపారు. కలెక్టర్ వెంట డీఆర్డీఓ విజయలక్ష్మి, ఇన్‌చార్జ్ తహసీల్దార్ చిన్నయ్య, ఎంపీపీ సర్పంచ్ ఉన్నారు.

ఇన్సూరెన్స్ పెన్షనర్స్ అసోసియేషన్ ధర్నాకు మద్దతు

- నూతన పెన్షన్ విధానాన్ని రద్దు చేయాలి



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

అఖిల భారత బీమా ఉద్యోగుల సంఘం పిలుపు మేరకు ఇన్సూరెన్స్ పెన్షనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద పెద్ద ఎత్తున ధర్నా చేపట్టారు. ఈ ధర్నాకు మద్దతుగా ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఉద్యోగుల సంఘం ఆదిలాబాద్ శాఖ ఆధ్వర్యంలో మధ్యాహ్న భోజన విరామ సమయంలో బీమా కార్యాలయం ముందు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా శాఖ కార్యదర్శి దౌలత్ రావు మాట్లాడుతూ నూతన పెన్షన్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. కుటుంబ పెన్షన్‌ను బ్యాంకింగ్ సెక్టార్లలో అమలు పరిచినట్లు ప్రభుత్వ బీమా రంగ పెన్షనర్లకు కూడా 15శాతం నుండి 30శాతం వరకు పెంచాలని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉద్యోగులకు నిర్ణీత వ్యవధి ప్రకారం జరిగే వేతన సవరణల సందర్భంగా పెన్షనర్ల బేసిక్ కూడా సవరించి నూతన బేసిక్‌ను నిర్ణయించడం ద్వారా అధిక పెన్షన్ చెల్లించ బడుతుందని, ఇది ఆర్బీఐలో అమలు చేశారని అన్నారు. ఇన్సూరెన్స్ రంగంలో రిటైర్ అయిన వాళ్లందరికీ పెన్షన్ అప్‌గ్రేడేషన్ సదుపాయం ఇవ్వాలని అన్నారు. అంతే కాకుండా కేంద్ర ప్రభుత్వం నూతన పెన్షన్ స్కీమ్ విధానం అమలు జరుగుతున్న చోట 10శాతం బేసిక్ డీఏలపై రికవరీ చేసి అంతే మొత్తాన్ని యజమాని జమ చేయాల్సిన అంశాన్ని పున: పరిశీలించి, దానిని 14శాతంగా పెంచి అమలు పరుస్తోందని అన్నారు. ఈ విధానం బ్యాంకింగ్ సెక్టార్‌లో ఇప్పటికే అమలు జరుగుతున్నందున ఇన్సూరెన్స్ రంగంలో కూడా పాత పెన్షన్ విధాన పునరుద్ధరణ డిమాండ్‌ను సజీవంగా ఉంచుతూనే నూతన పెన్షన్ విధానంలో కేంద్ర ప్రభుత్వ మార్గ దర్శకాలను ఇన్సూరెన్స్ రంగంలో కూడా అమలు చేయాలని కోరారు. కార్యక్రమంలో సంఘం సభ్యులు నషీర్, శ్రీరాం, ఫహీమ్ సిద్దిక్, చంద్రశేఖర్, రాజేంద్రప్రసాద్, సుమంత్, నీలానంద్, జగదీష్, శ్రీనాథ్ చౌదరి, సాయికృష్ణ పాల్గొన్నారు.

వరల్డ్ విజన్ సంస్థ సేవలు మరువలేనివి



నవతెలంగాణ-లక్ష్మణచాంద

వరల్డ్ విజన్ ఇండియా, ఐసీడీఎస్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో బుధవారం పోషణ అభియాన్ ఫుడ్ బాస్కెట్ కార్యక్రమాన్ని మండల కేంద్రంలోని స్థానిక రైతు వేదిక నందు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంపీపీ అడ్వాల పద్మా రమేష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ పేద కుటుంబల అభ్యున్నతికి వరల్డ్ విజన్ సంస్థ అనేక అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టుతూ ఉందని, అందులో భాగంగా ఈరోజు ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం చాలా సంతోషదాయకమన్నారు. వరల్డ్ విజన్ సంస్థ సేవలు మరువలేనివి అని కొనియాడారు.ప్రతి ఒక్కరు కూడా ఈ అవకాశాన్ని వినియోగించుకుని వారి పిల్లలకు పౌష్టిక ఆహారాన్ని అందించి పౌష్టిక ఆహారం లోపం లేని మండలంగా లక్ష్మణచాంద మండలాన్ని తీర్చిదిద్దాలన్నారు. ఐసీడీఎస్ సూపర్‌వైజర్ భాగ్యవతి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పౌష్టికాహారంపై అవగాహన పెంచుకొని వారందరూ తమ బిడ్డలకు మంచి ఆహారం అందించాలని కోరారు. ఒకవేళ ఎవరైనా పిల్లలు అనారోగ్యంగా ఉన్నట్లయితే త్వరలో హెల్త్ క్యాంప్స్ నిర్వహించి వారికి తగిన వైద్య సాయం ఐసీడీఎస్ కల్పిస్తున్నదని తెలియజేశారు. ఐకేపీ మేనేజర్ వాణిశ్రీ మాట్లాడుతూ పౌష్టికాహారంపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగియుండి మిశ్రమ ఆహార పదార్థాలను పిల్లలకు అందించి పౌష్టికాహార లోపం నివారించాలని అన్నారు. వరల్డ్ విజన్ సంస్థ మేనేజర్ బ్రహ్మన్న మాట్లాడుతూ పోషకాహర లోప నివారణకు ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపట్టినందున ప్రభుత్వంతో పాటు వరల్డ్ విజన్ కూడా కొంతవరకు సహాయపడటం జరుగుతున్నదని తెలియజేశారు. ఈ అవకాశాన్ని వినియోగించుకుని ప్రతి ఒక్కరూ తమ బిడ్డలకు మంచి పౌష్టికాహారాన్ని అందించాలనియ అన్నారు. వారు తినేటట్లుగా చూడాలని, ప్రతినెలా ఇస్తున్నటువంటి ఈ అవకాశాన్ని సద్వినియోగపరచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు, వరల్డ్ విజన్ కోఆర్డినేటర్లు కరుణ్ కుమార్, హనుమన్న, వాలంటీర్లు, చిన్నారుల తల్లిదండ్రులు, బాలింతలు, గ్రామస్తులు హాజరయ్యారు.

కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి

లక్ష్మణచాంద : కంటి వెలుగు కార్యక్రమన్ని సద్వినియోగం చేసుకోవాలని జెడ్పీటీసీ ఓస రాజేశ్వర్ తెలిపారు. బుధవారం మండలంలోని పార్‌పెల్లి గ్రామంలో కంటి వెలుగు శిబిరన్ని ప్రారంభించారు. ప్రతి ఒక్కరికి కంటి వెలుగు పరీక్షలు నిర్వహించి, అందత్వ నిర్మూలనకి పాటుపడాలని వైద్య సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ నూకల రాజేందర్, ఎంపీటీసీ కళ్యాణి గోవర్దన్, వైద్యురాలు డాక్టర్ శ్వేత, వైద్య సిబ్బంది, పంచాయతీ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

వేంకటేశ్వర ఆలయాభివృద్ధికి రూ. లక్ష విరాళం

నవతెలంగాణ-నార్నూర్

మండల కేంద్రంలో నూతనంగా నిర్మిస్తున్న వేంకటేశ్వర ఆలయాభివృద్ధికి స్థానిక సర్పంచ్ గజానంద్ నాయక్ తనవంతుగా రూ.లక్ష విరాళంగా అందించారు. ఈ సందర్భంగా బుధవారం తన ఇంట్లో బాలాజీ ట్రస్ట్ ఆలయ కమిటీ సభ్యులకు రూ.లక్ష అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు అధ్యాత్మిక మార్గాన్ని అలవాటు చేసుకోవాలని కోరారు. వారి వెంట ఉపసర్పంచ్ మహేందర్ ఉన్నారు.

విద్యార్థుల చదువుపై దృష్టి పెట్టాలి



నవతెలంగాణ-నార్నూర్

విద్యార్థుల చదువుపై దృష్టి పెట్టాలని ఐటీడీఏ పీఓ వరుణ్ రెడ్డి అన్నారు. మంగళవారం జామడ బాలికల ఆశ్రమ పాఠశాల వార్షికోత్సవానికి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా పీఓ మాట్లాడుతూ ప్రతి ఆశ్రమ పాఠశాలలో పాఠశాలలో వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తున్నారని, విద్యార్థులు చదువుపై దృష్టి పెట్టి పై చదువులు చదువుతూ ఆట పాటలలో కూడా పాల్గొనాలని సూచించారు. తల్లితండ్రులు విద్యార్థులకు ఇంటికి తీసుకొని వెళ్లవద్దని ఇంటి నుండి వచ్చిన పిల్లలకు పాఠశాలలో సర్దుబాటు చేయడానికి సమయం పడుతోందన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థులలో దాగి ఉన్న నైపుణ్యాన్ని బయటికి తీయాలని విద్యార్థులు భయపడకుండా ప్రతి కార్యక్రమంలో పాల్గొని ముందుకు ఎదగాలని సూచించారు. ఎవరెస్ట్ శిఖరాన్ని ఎక్కిన పూర్ణ మాట్లాడుతూ అమ్మాయిలు భయపడకుండా ధైర్యం చేసి ముందుకు నడవాలని ఏదైనా సాధిస్తామని అన్నారు. నేను ధైర్యం చేసి ఎవరెస్టు శిఖరం ఇలాంటి నాలుగు ఐదు శిఖరాలు ఎక్కి విజయాన్ని సాధించానని అన్నారు. మీరు కూడా ఇలాగే తయారై విజయాలు సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డీడీ దిలీప్ కుమార్, సర్పంచ్ ముక్తా రూపదేవ్, జిల్లా సార్మెడి దుర్గు పటేల్, ఎంఈఓ ఆశన్న, ఏటీడీఓ క్రాంతికుమార్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నెహ్రూ, ఉపాధ్యాయులు ఆడే విశ్వనాథ్, కైలాష్, మల్కు, హరీచంద్, చంపావతి, ప్రేమ్ కుమార్, ఉపాధ్యాయ సిబ్బంది కుమురం భీం గ్రామ యూత్ సభ్యులు పాల్గొన్నారు.

ఉపాధి హామి కూలీల సమస్యలు పరిష్కరించాలి



నవతెలంగాణ-సారంగాపూర్

ఉపాధి హామి కూలీల సమస్యలు పరిష్కరించాలని ఏఐపీకేఎంఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి సయ్యద్ మహమూద్ అన్నారు. బుధవారం మండలంలోని తాంద్ర గ్రామంలో ఉపాధి హామి కూలీలు పనిచేసే ప్రదేశాన్ని సందర్శించి కార్మికుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఉపాధి హామీ కూలీలు గత సంవత్సరం కూలీ డబ్బులు ఆరువారాల డబ్బులు కూలీలు ఇంతవరకు వాళ్ల అకౌంట్‌లో డబ్బులు పడలేదని అన్నారు. ఉపాధి కూలీ రూ.100 నుంచి 120 వరకు వస్తున్నాయని అన్నారు. అనంతరం మహమూద్ మాట్లాడారు. ప్రభుత్వం కార్మికులకు కూలీ పెంచి ఇవ్వాలని అన్నారు. పని సామాగ్రిని ఏర్పాటు చేసి రోజువారి కూలీ రూ.600 ఇవ్వాలని అన్నారు. పని ప్రదేశంలో నీరు టెంట్ మెడికల్ కిట్లు, ఏర్పాటు చేసి కూలీల సమస్యను పరిష్కరించాలని అన్నారు. లేనియెడల జిల్లా వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాన్ని చేపడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు శాంత కుమారి, రేణుక, లావణ్య శైలజ, రవి, రమేష్, షాదుల్లా పాల్గొన్నారు.

నాణ్యతతో నిర్మాణ పనులు చేపట్టాలి



నవతెలంగాణ-ఆదిలాబాద్‌రూరల్

అభివృద్ధి పనుల్లో నాణ్యత లోపించకుండా త్వరితగతిన పూర్తి చేయాలని ఎంపీపీ దర్శనాల సంగీత, జెడ్పీటీసీ నల్ల వనితలు పేర్కొన్నారు. మావల మండలంలోని బట్టి సావర్గాం గ్రామ పంచాయతీ పరిధిలోని దుబ్బాగూడలో కొనసాగుతున్న సీసీ రోడ్డు పనులను బుధవారం ఎంపీపీ దర్శనాల సంగీత. జెడ్పీటీసీ నల్ల వనిత పరిశీలించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ రూ.లు 60 లక్షల నిధులతో దుబ్బాగూడలో సీసీ రోడ్లు నిర్మించడం జరుగుతుందని అన్నారు. పనుల్లో నాణ్యత లోపించకుండా చూసుకోవాలని సూచించారు. గత ప్రభుత్వాలు గ్రామాల అభివృద్ధిని పట్టించుకున్న పాపాన పోలేదని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన తర్వాతనే పల్లెలు అన్ని విధాలా అభివృద్ధి చెందుతున్నాయని తెలిపారు. కాలనీవాసులతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. వారి వెంట సర్పంచ్ రాగం గంగమ్మ, బీఆర్ఎస్ నాయకులు నల్ల రాజేశ్వర్ , రాగం గోవర్ధన్, దర్శనాల ఏవన్, వార్డు సభ్యులు అక్కినపల్లి లక్ష్మి. కాలనీవాసులు ఉన్నారు.

పరీక్ష ప్యాడ్ పెన్నుల పంపిణీ



నవతెలంగాణ-బేల

మండల కేంద్రంలోని జెడ్పీఎస్ఎస్ పాఠశాలల్లో పదో తరగతి విద్యార్థులకు పాయల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పరీక్షా ప్యాడ్స్, స్కేల్, పెన్నులని బుధవారం బీజేపీ నాయకులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మురళీధర్ ఠాక్రే మాట్లాడుతూ పదో తరగతి పరీక్షల్లో ఉత్తీర్ణులై, బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని అన్నారు. పదో తరగతి తర్వాత మీరు ఎంచుకున్న ఉన్నత లక్ష్యాన్ని సాధించేందుకు కష్టంగా కాకుండా ఇష్టంగా చదువాలని, తమపై తల్లితండ్రులు పెట్టుకున్న ఆశలను నెరవేర్చాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కోల నర్సింలు, బీజేపీ మండల అధ్యక్షుడు నికం దత్తా, బర్కడే రాము, బద్దం ప్రమోద్‌రెడ్డి, జీవన్, మడవార్ హరీశ్‌రెడ్డి, రేసు మనోజ్‌రెడ్డి, నర్లవార్ అజయ్, పాఠశాల ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

ప్రశాంతంగా ముగిసిన ఇంటర్వ్యూలు

నవతెలంగాణ-సిర్పూర్(టి)

మైనార్టీ కార్పొరేషన్ రుణాల కోసం దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు పోలీసుల బందోబస్తు మధ్య ఇంటర్వ్యూ నిర్వహించినట్టు ఎంపీడీఓ ఎస్.రాజేశ్వర్ విలేకరుల సమావేశంలో తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. మైనార్టీ రుణాల కోసం అర్హత కలిగిన అభ్యర్థుల నుండి దరఖాస్తులు స్వీకరించడం జరిగిందని, ఇంటర్వ్యూ జనవరి నెలలో నిర్వహించగా రెండు యూనిట్లు మాత్రమే కేటాయించగా దీనికి నిరసనగా దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు ఇంటర్వ్యూను బహిష్కరించారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఇంటర్వ్యూ నిర్వహించినట్టు ఆయన తెలిపారు. ఇంటర్వ్యూకు 130 మంది అభ్యర్థులు ఆన్‌లైన్ ద్వారాదరఖాస్తు చేసుకోగా 43 మంది మాత్రమే హాజరైనట్టు తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా పోలీసు బందోబస్తు నిర్వహించినట్టు ఎంపీడీఓ పేర్కొన్నారు.

సీతారాముల కళ్యాణ ఏర్పాట్లు పరిశీలిస్తున్న సీఐ

నవతెలంగాణ-కోటపల్లి



శ్రీరామ నవమి పురస్కరించుకొని చెన్నూర్ మండలంలోని సుద్దాల గ్రామంలోని శ్రీరామ చంద్ర స్వామి ఆలయంలో గురువారం నిర్వహించే సీతారాముల కల్యాణ మహోత్సవం ఏర్పాట్లను బుధవారం చెన్నూర్ పట్టణ సీఐ వాసు దేవరావు పరిశీలించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులూ కలగకుండా ఉండేలా చూడాలని ఆలయ సిబ్బందికి సూచించారు. అలాగే వాహనాలను పార్కింగ్ చేయడానికి స్థలాన్ని పరిశీలించారు. భక్తులకు ఎండాకాలంలో నీటి సమస్య లేకుండా చూడాలని అన్నారు. ఆయన వెంట అర్చకుడు అత్తిని మహేందర్ శర్మ, బీఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

పెండింగ్ సమస్యలు పట్టించుకోని యజమాన్యం



నవతెలంగాణ-నస్పూర్

పెండింగ్‌లో ఉన్న కార్మికుల సమస్యలపై యాజమాన్యం పట్టించుకోవడంలేదని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సీఐటీయూ) రాష్ట్ర అధ్యక్షుడు తుమ్మల రాజారెడ్డి ఆరోపించారు. బుధవారం శ్రీరాంపూర్ ఏరియాలోని ఆర్కే5 గనిలో ఉపాధ్యక్షుడు గుల్ల బాలాజీ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. యాజమాన్యం సీఎంపీఎఫ్ లెక్కలు సరి చూడకుండానే చిట్టీలు పంపిణీ చేస్తున్నారని పేర్కొన్నారు. 2011లో అలవెన్స్‌లపై ఐటి మాఫీ చేసిన ఒప్పందాన్ని ఇప్పటివరకు అమలు చేయకపోవడం వల్లనే క్వార్టర్ ఉన్న కార్మికులకు ఇన్కమ్ టాక్స్ ఎక్కువగా పడుతున్నా పట్టించుకోవడం లేదని కార్మికులకు ఈ విషయంపై ఏం సమాధానం చెప్తుతారని ప్రశ్నించారు. ఇప్పటికే కోల్ ఇండియా క్యాడర్ స్కీంలు అగ్రిమెంట్లు లేబర్ కమిషనర్ వద్ద చేసిన ఒప్పందాలను అమలు చేయకుండా ఎన్నికలు నిర్వహించి ఏం లాభం అని పెండింగ్ సమస్యలు పరిష్కరిస్తేనే కార్మికులకు లాభం జరుగుతుందని అన్నారు. వర్షాకాలం రాకముందే అన్ని క్వార్టర్లలో పారిశుధ్య వ్యవస్థను మెరుగుపరచాలని, వర్షం కురుస్తున్న క్వార్టర్లకు రిపేరు చేయాలని అన్నారు. ఈ సంవత్సరం ఇచ్చిన సీఎంపిఎఫ్ చిట్టీలలో 0.1 శాతం వడ్డీ తక్కువ కట్టించినా యాజమాన్యం పట్టించుకోక అవే చిట్టిలను ఇస్తూ ఫోటోలు దిగడం విడ్డూరం అని అన్నారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ అధ్యక్ష కార్యదర్శులు మిడివెళ్ళి శంకర్, గోదారి భాగ్యరాజ్, ఆర్గనైజర్ చంద్రశేఖర్, వెంగళ శ్రీనివాస్, ఎం. శ్రినివాస్, సతీష్, గంగాధరచారి పాల్గొన్నారు.

విద్యార్థులు ఆత్మస్థైర్యంతో పరీక్షలు రాయాలి



నవతెలంగాణ-జన్నారం

మార్చి 3 నుంచి 10వ తరగతి పరీక్షలు జరగనున్న నేపథ్యంలో విద్యార్థులు ఆత్మస్థైర్యంతో పరీక్షలు రాయాలని మండలంలోని తపాలాపూర్ జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు దుంపల తిరుపతి అన్నారు. బుధవారం ప్రభుత్వ పాఠశాల 10వ తరగతి విద్యార్థులకు నిర్వహించిన వీడ్కోలు సమావేశంలో వారు మాట్లాడారు. విద్యార్థులు 10/10 జీపీఏస్ సాధించాలన్నారు. ఈ సందర్భంగా పాఠశాలలో గతంలో పదవ తరగతి చదివిన సీపీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు దాముఖ కమలాకర్ విద్యార్థులకు పరీక్ష అట్టలను ఇతర సామగ్రిని పంపిణీ చేశారు. పదవ తరగతిలో ప్రథమ స్థానంలో నిలిచిన వారికి గ్రామానికి చెందిన జీవి విజయ్ కుమార్ రావు, రూ.10116 బహుమతి ప్రధానం చేయడం జరుగుతుందని విద్యార్థులు ప్రథమ స్థానంలో నిలిచి ఈ బహుమతిని సాధించాలని వారు సూచించారు.సీపీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు దాముక కమలాకర్, ఎస్ఎంసి చైర్మన్, పెంట రవి పాల్గొన్నారు.

చిరుధాన్యాలతో సంపూర్ణ ఆరోగ్యం



నవతెలంగాణ-జైపూర్

ప్రత్యేకంగా కొనుగోలు చేయాల్సిన అవసరం లేకుండా నిత్యం ఆహారంగా తీసుకునే చిరు ధాన్యాలతో సంపూర్ణ ఆరోగ్యం సాధ్యమవుతుందని శివ్వారం గ్రామ సర్పంచ్ ఆవిడపు గణేష్ అన్నారు. పోషన్ పక్వాడ కార్యక్రమంలో భాగంగా బుధవారం శివ్వారం గ్రామ పంచాయతీ అంగన్‌వాడీ కేంద్రంలో చిరు ధాన్యాల ప్రాధాన్యతను స్థానిక అంగన్‌వాడీ కార్యకర్తతో కలిసి వివరించారు. ఈ సంధర్భంగా మాట్లాడుతూ పిల్లల ఎదుగుదలపై తల్లితండ్రులు ప్రత్యేక శ్రద్ధవహించాలని అన్నారు. కిషోర బాలికలకు రక్త పరీక్షలు నిర్వహించి పౌష్టికాహారం పట్ల అవగాహణ కల్పించాలని సూచించారు. నిత్యం ఏదో ఒక రకంగా ఆహారంగా తీసుకుంటున్న పెసర్లు, శనగలు, జొన్నలు, రాగులు, సజ్జలు, వేరు శనగలు నేరుగా కాకుండా వాటిని మొలకెత్తించి తీసుకోవడం ద్వారా పిల్లలకు పౌష్టికాహారం అందుతుందని తెలిపారు. ఆకు కూరలు, మొలకెత్తిన వాటిని తినడం ద్వారా రోగ నిరోధక శక్తి పెరగడంతో పాటు ప్రోటీన్స్, మెగ్నీషియం, పాస్ఫరస్, జింక్ తదితర విటమిన్స్ అందించినట్లు అవుతుందని తెలిపారు.

కౌటాల : మండలంలోని వీర్దండి గ్రామంలో అంగన్‌వాడీ కేంద్రంలో పోషకాహార పదార్థాలపై ఐసీడీఎస్ సూపర్‌వైజర్ షెకీరాబేగం అవగాహన కల్పించారు. పోషణ పక్షం పోషణ అభియాన్‌లో భాగంగా ఆహార పదార్థాలపై ఆరు నెలల నిండిన పిల్లలకు అన్నప్రాసన, గర్భిణులకు చిన్న పిల్లలు తీసుకోవాల్సిన ఆహార పదార్థాలపై అవగాహన కల్పించారు. బలమైన పోషకాలతో కూడిన ఆహార పదార్థాలను తీసుకోవాలని గర్భిణీ స్త్రీలకు సూచించారు.

తాండూర్ : కుటుంబ సభ్యుల ఆరోగ్య పరిరక్షణలో మహిళల పాత్ర ఎంతగానో ఉంటుందని ఐసీడీఓస్ సూపర్‌వైజర్ మమతా అన్నారు. మండలంలోని కొత్తపల్లి గ్రామపంచాయతీలో పోషణ పక్షంలో భాగంగా బుధవారం మండలంలోని స్వయం సహాయక బృందాల సభ్యులతో సమావేశం ఏర్పాటు చేసి సంతులిత పోషకాహారాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి మహిళా తన కుటుంబంలోని సభ్యుల ఆరోగ్య పరిరక్షణకు పోషక విలువలు ఉన్న ఆహారాన్ని వినియోగించాలని తెలిపారు. కార్యక్రమంలో కొత్తపల్లి సర్పంచ్ వేల్పుల రజిత, అంగన్‌వాడీ టీచర్లు ప్రమీల, శ్యామల, రాజేశ్వరి పాల్గొన్నారు.

సీఎం కేసీఆర్‌వి మోసపూరిత వాగ్దానాలు

- సీఎల్పీ నేత బట్టి విక్రమార్క

నవతెలంగాణ-తాండూర్



సీఎం కేసీఆర్ చేస్తున్న మోసపూరిత వాగ్దానాలను రాష్ట్ర ప్రజలు నమ్మవద్దని సీఎల్పీ నేత బట్టి విక్రమార్క అన్నారు. బుధవారం పీపుల్స్ మార్చ్‌లో భాగంగా బెల్లంపల్లి కన్నాల వద్ద విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం గోరంత అభివృద్ధి చేసి కొండంతగా చెప్పుకుంటుందని విమర్శించారు. ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టు డిజైన్ మార్చడం వల్ల బెల్లంపల్లికి తీవ్ర అన్యాయం జరిగిందన్నారు. మిషన్ భగీరథ కేవలం కాంట్రాక్టర్ల లబ్ధి కోసమే ప్రవేశపెట్టిందని దాంతో బెల్లంపెల్లి వాసులు గోదావరి నీరు తాగే అవకాశాన్ని కోల్పోయారని తెలిపారు. ముందస్తు ఎన్నికలకు వెళ్లే యోచనలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలను మభ్య పెట్టేందుకు ప్రయత్నిస్తుందన్నారు. గత ఎన్నికల్లో పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను కేటాయిస్తామన్న కేసీఆర్ వాగ్దానాలు ఏమయ్యాయని ప్రశ్నించారు. ఆదిలాబాద్ జిల్లాలోని పోడు రైతుల సమస్యలు పరిష్కరించే విషయంలో ప్రభుత్వం విఫలమైందని చెప్పారు. గత ఎన్నికలలో నిరుద్యోగ బృతి ఇస్తామని ఇచ్చిన హామీని నెరవేర్చలేదని, నిరుద్యోగులకు ఉపాధి కల్పించడంలో ప్రభుత్వం విఫలమైందని అన్నారు. ఎన్నికల ముందు ప్రజలను మభ్యపెట్టి జిమ్మిక్కులు ప్రదర్శించి బీఆర్ఎస్ ప్రభుత్వం మళ్లీ గెలిచేందుకు ప్రయత్నిస్తుందని తెలిపారు. ప్రజలు అభివృద్ధిని గ్రహించి కాంగ్రెస్ వైపు మొగ్గుచూపాలన్నారు. బెల్లంపల్లి నియోజకవర్గ అభివృద్ధి చేయడంలో ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య విఫలమయ్యాడని వివరించారు. పాలిటెక్నిక్ కాలేజీ, ఇంజనీరింగ్ కాలేజీ అప్ గ్రేడ్ చేయడంలో విఫలమయ్యారని తెలిపారు. సభ్యత సంస్కారం లేని ప్రజా ప్రతినిధిగా దుర్గం చిన్నయ్య పేరు ప్రఖ్యాతులు తెచ్చుకున్నారన్నారు. ప్రభుత్వ భూములను సింగరేణి భూములను కబ్జా చేయడం అధికారులను వంచించడం మహిళల పట్ల దురుసుగా ప్రవర్తించడం వంటి అవలక్షణాలన్ని దుర్గం చిన్నయ్యలో ఉన్నాయని ప్రజలు గ్రహించాలి అని తెలిపారు. ఆయనతో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు సురేఖ, సీనియర్ నాయకులు నాతారి స్వామి, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు దొంగల మల్లేష్, రమేష్ ఉన్నారు.

సీపీఆర్‌పై అవగాహన కల్గి ఉండాలి

- ఆసిఫాబాద్ ఎస్పీ సురేష్ కుమార్



నవతెలంగాణ-ఆసిఫాబాద్

పోలీస్ సిబ్బంది తప్పని సరిగా సీపీఆర్‌పై అవగాహన కల్గి ఉండాలని ఆసిఫాబాద్ ఎస్పీ సురేష్ కుమార్ అన్నారు. బుధవారం పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లో పోలీస్ సిబ్బందికి సీపీఆర్‌పై అవగాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల కాలంలో చాలా మంది గుండెపోటు కారణంగా మరణాల సంఖ్య పెరిగిపోవడంతో ప్రతి ఒక్కరిలో సీపీఆర్‌పై అవగాహన కల్పించడం చాలా ముఖ్యమని, వయస్సుతో సంబంధం లేకుండా గుండెపోటు గురవుతున్న నేపథ్యంలో ప్రతి ఒక్కరూ దీనిపై అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. ఒక వ్యక్తి వివిధ కారణాల వల్ల అపస్మరఖాస్థితిలో ఎలాంటి ఉలుకు పలుకు లేకుండా ఉండి ఉంటే ముందుగా అతని దగ్గరికి వెళ్లి తట్టి లేపుతూ తన యొక్క మెదడు ఉత్తేజపరిచేలా చేయాలని అలా స్పందించకపోతే ఆ వ్యక్తి యొక్క నాడి పని చేస్తుందా లేదా అని పరీక్షించిన అనంతరం పని చేయని సందర్భంలో అంబులెన్స్‌కి, పోలీసులకి సమాచారం చేరవేసి అంబులెన్స్ వచ్చేవరకు సీపీఆర్ ప్రక్రియ ప్రారంభించాలన్నారు. దీనికోసం ఒక వ్యక్తి యొక్క ఛాతి మధ్య క్రింద భాగంలో రెండు చేతులతో ఛాతిపై ఒత్తుతూ ఒత్తిడి తేవాలని, అలా నిమిషానికి 100 నుండి 120 సార్లు కంప్రెసర్ చేయాలన్నారు. ఇలా చేస్తే ఆక్సిజన్ ఊపిరితిత్తులకు అంది మనిషి తిరిగి బ్రతికే అవకాశం ఉందని తెలియజేశారు. ఆపత్కాల సమయంలో పోలీసులు తక్షణమే స్పందించి ప్రజల ప్రాణాలను కాపాడడానికి తమ వంతు కృషి చేస్తూ ఉండాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ అడ్మిన్ అచ్చేశ్వరరావు, అదనపు ఎస్పీ(ఏఆర్) భీమ్ రావు, సీపీఆర్ ట్రైనింగ్ కోఆర్డినేటర్ సంతోష్, డా.రాజు, డా.సుజిత్, డీసీఆర్‌బీ సీఐ పవన్ కుమార్, ఎంటీఆర్ఐ శ్రీనివాస్, ఎస్సైలు రమేశ్, సందీప్, వెంకటేష్, గంగన్న పాల్గొన్నారు.

విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఎంచుకోవాలి

నవతెలంగాణ-దహెగాం

విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఎంచుకొని కష్టపడి చదవాలని ఆసిఫాబాద్ అదనపు కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి అన్నారు. బుధవారం మండలకేంద్రంతో పాటు మండలంలోని బీబ్రా గ్రామంలో విస్తృతంగా పర్యటించారు. స్థానిక ఇంటర్ పరీక్ష కేంద్రాన్ని తనిఖీ చేసి అనంతరం ప్రభుత్వ ఉన్నత పాఠశాల, కేజీబీవీని పరిశీలించారు. పరీక్షలకు సమయం దగ్గరపడుతున్నందున సెల్‌ఫోన్‌లు దూరం పెట్టి చదువుపై దృష్టి సారించాలన్నారు. ఉన్నత చదువులు చదివి సమాజంలో ఉన్నత స్థానాన్ని ఎంచుకోవాలని సూచించారు. నర్సరీలో పెంచే మొక్కలను పరిశీలించి పలు సూచనలు చేశారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్యకేంద్రాన్ని తనిఖీ చేశారు. ఆస్పత్రిలో సౌకర్యాలపై ఆరా తీశారు. ప్రతి మంగళవారం మహిళా క్లీనిక్‌లో ఇతర చికిత్సలు అందిస్తున్నారా అని అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ మెరుగైన వైద్యమందించాలని సూచించారు. కేజీబీవీలో భోజనాలపై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎంపీడీఓ కార్యాలయాన్ని పరిశీలించారు. ప్రక్కనే ఉన్న ప్రాథమిక పాఠశాలకు వెళ్లి మన ఊరు-మన బడి పనులను పరిశీలించారు. పాఠశాల ముందు మురికినీరు లేకుండా చూడాలన్నారు. అంతకుముందు బీబ్రా ఉన్నత పాఠశాలలో విద్యార్థులతో మాట్లాడారు. ఆమె వెంట ఎంపీడీఓ రాజేశ్వర్‌గౌడ్, సర్పంచ్ పుప్పాల లక్ష్మి, ప్రిన్సిపల్ అమరేందర్, ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ అమరేందర్, కేజీబీవీ ప్రిన్సిపల్ రమాదేవి, పీఆర్ఏఈ ఆత్మారాం, పంచాయతీ కార్యదర్శి ప్రణీత్‌బాబు, ఏపీఓ కల్పన ఉన్నారు.



మొక్కలకు క్రమం తప్పకుండా నీరందించాలి



నవతెలంగాణ-జైపూర్

ఎండలు ముదురుతున్న నేపథ్యంలో గ్రామ పంచాయతీల పరిధిలో నాటిన మొక్కలతో పాటు నర్సరీల్లో పెంచుతున్న మొక్కలకు ప్రతి రోజు క్రమం తప్పకుండా నీరందించాలని మంచిర్యాల జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్ రావు సూచించారు. మొబైల్ యాప్ ఇన్స్‌పెక్షన్‌లో భాగంగా బుధవారం మండల పరిధి కుందారం గ్రామ పంచాయతీని సంధర్శించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ మొక్కలకు ప్రతి రోజు ఉదయం సాయంత్రం రెండు పూటల నీరు పోయడంతో పాటు కలుపు మొక్కలు లేకుండా జాగ్రత్తపడాలని ఆదేశించారు. అటవీ అధికారులతో కలిసి మొక్కల పెంపకం పట్ల అవగాహణ పెంచుకోవాలన్నారు. అనంతరం పల్లె ప్రకృతి వనం, స్మశాన వాటిక, సెగ్రిగేషన్ షెడ్‌లను పరిశీలించారు. పల్లె ప్రకృతి వనంలో మొక్కల ఎదుగుదలను పరిశీలించారు. సెగ్రిగేషన్ షెడ్‌లో కంపోస్టు పిట్‌లో కంపోస్టు ఎరువు తయారి విధానాన్ని పరిశీలించారు. ఒకటే పిట్ ఉన్నందున మరోక పిట్‌ను ఏర్పాటు చేయాలని సూచించారు. గ్రామ పంచాయతి పరిధిలో పారిశుధ్య పనులు పరిశీలించిన ఆయన ప్రతి రోజు రహదారులు, మురుకు కాలువలను శుభ్రం చేయాలని, గ్రామ పంచాయతీ ట్రాక్టర్ ద్వార ఇంటింటి చెత్త సేకరణ, పగలు వీది దీపాలు వెలగకుండా చూడాలని సూచించారు. మార్చి 31 నాటికి ఇంటి పన్ను వసూళ్ల 100 శాతం పూర్తి చేయాలని, వసూళ్ల చేసిన ఇంటి పన్ను నగదును గ్రామ పంచాయతి సాధారణ నిధిలో జమ చేయాలని సూచించారు. అనంతరం గ్రామ పంచాయతి రికార్డులు తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ అనిల్ కుమార్, సర్పంచ్ ఇజ్జగిరి సమ్మయ్య, పంచాయతి కార్యదర్శి విష్ణువర్దన్ పాల్గొన్నారు.

నర్సరీల నిర్వాహణ తీరును పరిశీలించిన ఎంపీడీఓ

మండల పరిధిలో గల కుందారం, శివ్వారం, పౌనూర్, నర్సింగాపూర్ గ్రామ పంచాయతీలలో ఏర్పాటు చేసిన నర్సరీలను స్థానిక ఎంపీడీఓ సత్యనారాయణ ఏపీఓ బాలయ్యతో కలిసి పరిశీలించారు. నర్సరీల్లో పెంచుతున్న మొక్కల్లో పిచ్చి మొక్కలు పెరుగకుండా చూసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచులు, సమ్మయ్య, సారయ్య పాల్గొన్నారు.

చెడు వ్యసనాలకు గురి కాకుండా చూడాలి

నవతెలంగాణ-జైపూర్



సమాజంలో యువత చెడు వ్యసనాలకు గురికాకుండా తల్లిదండ్రులు, గురువులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని ఎస్సై రామకృష్ణ తెలిపారు. బుధవారం ఇందారం ప్రభుత్వ పాఠశాల విద్యార్థులతో ఏర్పాటు చేసిన సదస్సులో 100 నెంబర్ డైల్‌కాల్, గంజాయి, మత్తు పదార్థాల నియంత్రణపై అవగాహణ కల్పించారు. ఈ సంధర్భంగా మాట్లాడుతూ చెడు వ్యసనాలకు అలవాటు పడిన వారిని తల్లితండ్రులు, ఉపాధ్యాయులు, స్నేహితులు గుర్తించి వారిలో వస్తున్న మార్పులను గమనించి ప్రాథమిక స్థాయిలోనే గుర్తించాలని తెలిపారు. ఈ క్రమంలో వారిని చెడు వ్యసనాల నుండి కాపాడుకోవడానికి వీలవుతోందని పేర్కొన్నారు. ప్రస్తుత రోజుల్లో అన్ని ప్రాంతాల్లో మత్తు పదార్థాల వినియోగం అధికం కావడంతో నేడు ఇది సామానిక సమస్యగా పరిగణించబడుతోందని అన్నారు. ఇలాంటి సామాజిక సమస్యను రూపుమాపడం కోసం అన్ని వర్గాల ప్రజలు ముందుకు రావాల్సివుంటుందని, ఎవరైనా గంజాయి, మత్తు పదార్థాల విక్రయాలు, రవాణా, వినియోగం లాంటి చర్యలకు పాల్పడినట్లుగా ఎవరైనా గుర్తిస్తే వెంటనే 100 నెంబర్‌కు డయల్ చేసి పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. ఈ విధంగా సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని, గంజాయి రహిత ప్రాంతంగా గుర్తింపబడటంలో ప్రతి ఒక్కరు ముందుకు రావాలని కోరారు. అదేవిధంగా ప్రతి ఒక్కరు 100 నెంబర్, షీటీమ్, వంటి వాటిపైన అవగాహణ కల్గివుండాలని తెలిపారు. ఈ సమావేశంలో పాఠశాల ఉపాధ్యాయులు, పోలీసు సిబ్బంది, పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

ఆరె సంఘం రాష్ట్ర అధ్యక్షుడుపై దాడి దారుణం



నవతెలంగాణ-ఆసిఫాబాద్

తెలంగాణా రాష్ట్ర అరె సంక్షేమ సంఘం చెట్టుపల్లి శివాజీపై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు జిల్లా అధ్యక్షుడు బొట్టుపల్లి జయరాం అన్నారు. జిల్లా కేంద్రంలోని సంఘ భవనంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. హైదరాబాదులో మంగళవారం రాష్ట్ర అధ్యక్షుడు చెట్టుపెల్లి శివాజీ నివాసం దగ్గర గుర్తుతెలియని వ్యక్తులు అతనిపై దాడి చేయడాన్ని ఖండిస్తున్నామన్నారు. దాడి చేసిన వ్యక్తులను వదిలిపెట్టే సమస్య లేదని అన్నారు. రాష్ట్ర అధ్యక్షుడుపై దాడి కాదని అందరి ఆరెకులస్తులపై చేసిన దాడిగా అభివర్ణించారు. అరె కుల సంఘం ఐక్యత కోసం అహర్నిశలు కృషి చేస్తున్న వ్యక్తిని ఇలా చేయడం అమానుషం అన్నారు. దోషులు ఎంతటి వారైనా వారిపై, వారికి సహకరించిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని పోలీసు యంత్రాంగాన్ని కోరారు. సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు దానపెల్లి దాదారాం, జిల్లా ఉపాధ్యక్షుడు కోలే బిక్కాజి, ప్రధాన కార్యదర్శి సప్తే శ్రీనివాస్, డివిజన్ గౌరవ అధ్యక్షుడు చౌదరి గోపాల్, అధ్యక్షుడు బోర్కుటే తిరుపతి, ఉపాధ్యక్షుడు బోటుపెల్లి అన్నారావ్, ప్రధాన కార్యదర్శి నాగపురి మారుతి, ఆత్మ చైర్మన్ కురట్కార్ రమేష్, ముఖ్య సలహాదారు కోలే శంకర్, ఆసిఫాబాద్ మండల అధ్యక్షుడు గేడేకార్ సంతోష్ కుమార్, ఆసిఫాబాద్ ప్రధాన కార్యదర్శి నాగపురి మనోహర్, మోతుగూడ ప్రచార కార్యదర్శి పిప్రే మహేష్ పాల్గొన్నారు.

ఉపాధి హామీ పనులను వేగవంతం చేయండి



నవతెలంగాణ-తాండూర్

మండలంలోని పంచాయతీలో ఉపాధి హామీ పనులను వేగవంతం చేయాలని ఎంపీడీఓ ప్రవీణ్ కుమార్ సూచించారు. బుధవారం ఎంపీడీఓ కార్యాలయంలో ఉపాధి హామీ పనులపై సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధి హామీ కూలీల సంఖ్య ప్రతి గ్రామపంచాయతీలో 80 శాతానికి తగ్గకుండా చూడాలని ఆదేశించారు. గ్రామ పంచాయతీల పరిధిలోని మల్టీ లేయర్ అవెన్యూ ప్లాంటేషన్లలో బృహత్ పల్లె ప్రకతి వనాలలో మొక్కలు చనిపోకుండా చూడాలని వాటికి ప్రతిరోజు నీటిని పట్టించాలని ఆదేశించారు. నర్సరీలలో మొక్కలు చనిపోకుండా షెడ్ నెట్ ఏర్పాటు చేయాలని తెలిపారు. మండలంలో మిగిలిపోయినటువంటి క్రీడా ప్రాంగణాలను పనులను వెంటనే ప్రారంభించి పూర్తయ్యే విధంగా చూడాలన్నారు. స్వచ్ఛ సర్వేక్షన్‌లో భాగంగా కొన్ని గ్రామపంచాయతీలలో మిగిలిపోయి ఉన్నటువంటి సింగిల్ పిట్ మరుగుదొడ్లను ట్విన్ పిట్ లోకి మార్చి అట్టి ఫోటోలు, ఆధార్ కార్డు ఏపీఓకు అందజేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో మండల పంచాయతీ అధికారి సత్యనారాయణ, ఏపీఓ నందకుమార్, ఈసీ సత్యనారాయణ పాల్గొన్నారు.

భారతీయ సంస్కృతికి నిలయాలు శిశుమందిరాలు

- పాఠశాల అధ్యక్షుడు చిలువేరు వెంకన్న
- ఘనంగా ఆవిర్భావ దినోత్సవం

నవతెలంగాణ-ఆసిఫాబాద్

సరస్వతి శిశు మందిర్ పాఠశాలలు భారతీయ సంస్కృతికి నిలయాలని పాఠశాల అధ్యక్షుడు చిలువేరు వెంకన్న అన్నారు. జిల్లా కేంద్రంలోని సరస్వతి శిషు మందిర్ పాఠశాలలో శిశుమందిర్ ఆవిర్భావ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1973లో సరస్వతి విద్యాపీఠం ప్రారంభించడం జరిగిందన్నారు. విద్యార్థుల్లో చదువుతో పాటు అన్ని రకాల నైపుణ్యతలు పెంచడానికి శిశుమందిరాలు పనిచేస్తున్నాయన్నారు. దేశవ్యాప్తంగా 400 పాఠశాలలో ప్రారంభించినట్టు తెలిపారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కోటేశ్వరరావు మాట్లాడుతూ విద్యార్థులకు అన్ని రకాల ప్రోత్సాహం అందిస్తున్నామని తెలిపారు. సరస్వతి శిషు మందిర్ పాఠశాలలో చదివిన విద్యార్థులు అనేకమంది నేడు ఉన్నత స్థానాల్లో ఉన్నారని తెలిపారు. మొదటి నుంచి పాఠశాలలో భారతీయ సంస్కృతి సాంప్రదాయాలుతో పాటు ఉన్నతమైన విద్యాబోధన అందిస్తున్నట్టు పేర్కొన్నారు. ఎన్నో సంవత్సరాలుగా శిశు మందిర్ పాఠశాలలను ఆదరిస్తున్న పోషకులకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం శ్రీరామ నవమి ప్రాముఖ్యతను శ్రీరామ్ సత్యనారాయణ వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సహా కార్యదర్శి భోగ మధుకర్, దరిపెల్లి కృష్ణమాచారి, కల్లూరు సంతోష్, రమాదేవి, వైష్ణవి, ఉమా, శారద, హరిత పాల్గొన్నారు.

అయ్యప్ప ఆలయంలో అన్నదానం కార్యక్రమం

నవతెలంగాణ-ఆసిఫాబాద్



జిల్లా కేంద్రంలోని పెద్ద వాగు ఒడ్డున గల అయ్యప్ప స్వామి ఆలయంలో బుధవారం ఆలయ అర్చకులు నగేష్ శర్మ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు వేణుగోపాల్, ప్రధాన కార్యదర్శి వెంకట్ గౌడ్, కోశాధికారి చంద్రమోహన్, మార్కెట్ కమిటీ చైర్మన్ మల్లేష్, సభ్యులు బాబుగౌడ్, సిహెచ్ సంతోష్, ఆశిష్, బాలరాము, గుండా సతీష్, శ్యామ్, బట్టుపెల్లి సంతోష్, శ్రీధర్, దూడల అశోక్ పాల్గొన్నారు.

కళ్యాణ మహోత్సవానికి ఏర్పాట్లు పూర్తి

నవతెలంగాణ-కౌటాల

మండలకేంద్రంలోని రామాలయంలో సీతారాముల కళ్యాణ మహోత్సవానికి ఆలయ ధర్మకర్త వాసల సత్యనారాయణ ఆధ్వర్యంలో నిర్వహించడానికి ఏర్పాట్లు పూర్తిచేశారు. అలాగే మండలంలోని తుమ్డిహేటి వద్ద సీతారాముల కళ్యాణ మహోత్సవానికి ఏర్పాట్లు పూర్తిచేసినట్టు ఆలయ అధ్యక్షుడు బొల్లంపల్లి ప్రకాష్‌గౌడ్ తెలిపారు.

వివరాళం అందజేసిన దాతకు సన్మానం

నవతెలంగాణ-కౌటాల



మండలంలోని గుండాయిపేట్ హన్మాన్ మందిరానికి రూ.15 వేలు విరాళం ఇచ్చిన దాత చిలుకరి రాజును ఆలయ కమిటి సభ్యులు బుధవారం సన్మానించారు. ఆలయ కమిటీ సభ్యులు గ్రామ పెద్దలు అతనిని శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ చాప్లె లాహంచు పటేల్ పాల్గొన్నారు.

సీసీ రోడ్ల పనులు ప్రారంభం

నవతెలంగాణ-లోకేశ్వరం

మండల కేంద్రంలోని పిప్రి గ్రామానికి రూ.10లక్షలు, గడ్‌చాంద గ్రామానికి రూ.18లక్షలు ఎన్‌ఆర్‌ఈజీఎస్ ద్వారా నిధులు మంజూరు కాగా సీసీ రోడ్లు, డ్రైనేజీ పనులకు బుధవారం భూమిపూజ చేసి పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ మాజీ చైర్మెన్ లోలం శ్యామ్ సుందర్, ఎంపీపీ లలిత భోజన్న, పీఏసీఎస్ చైర్మెన్ రత్నాకర్‌రావు, సర్పంచ్‌లు, వెంకట్‌రావు, ముత్తవ్వ సాయన్న ఎంపీటీసీ మగ్గడి రాణి అనిల్, బీఆర్ఎస్ మండల కన్వీనర్ కరిపె శ్యామ్ సుందర్, మాజీ పీఏసీఎస్ చైర్మెన్ లక్ష్మణ్ రావు, పీఏసీఎస్ డైరెక్టర్ సుదీర్‌రెడ్డి, ఉపసర్పంచ్ చిన్నయ్య పాల్గొన్నారు.



అంగన్‌వాడీ కేంద్రాల్లో పోషణ మేళా

నవతెలంగాణ-నార్నూర్

మండల కేంద్రంతో పాటు మండలంలోని 154 అంగన్‌వాడీ కేంద్రాల్లో సెక్టార్ వారీగా బుధవారం పోషణ పక్షోత్సవ కార్యక్రమంలో భాగంగా పోషణ మేళా నిర్వహించారు. అంగన్‌వాడీ టీచర్‌లు గర్భిణీ బాలింతలకు ఇచ్చే చిరుధాన్యాలు వాటి ప్రాముఖ్యత గురించి వివరించారు. దీనితో పాటు అంగన్‌వాడీ కేంద్రంలో వివిధ కార్యక్రమాలు నిర్వహించి, పోషణ ప్రముఖ్యతపై వివరించారు. కార్యక్రమంలో సీడీపీఓ ఉమా, సూపర్‌వైజర్ ప్రదీపిక, వందన, లక్ష్మి, పోషణ అభియాన్ కోఆర్డినేటర్ అనిల్ కుమార్ అంగన్‌వాడీ టీచర్‌లు ఉన్నారు.



పదో తరగతి పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

జిల్లాలో 10వ తరగతి పబ్లిక్ పరీక్షలు పకడ్బందీగా, పారదర్శకంగా నిర్వహించాలని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి అన్నారు. బుధవారం రాష్ట్ర విద్యా శాఖ మంత్రి పదో తరగతి పరీక్షల నిర్వహణ పై విద్యాశాఖ కార్యదర్శి వాకాటి కరుణ, పాఠశాల విద్యాశాఖ సంచాలకురాలు ఏ.శ్రీదేవసేన, ఉన్నతాధికారులతో కలిసి జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు, విద్యాశాఖ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఇంటర్మీడియేట్ వార్షిక పరీక్షలను విజయవంతంగా నిర్వహించినందుకు అభినందనలు తెలిపారు. ఏప్రిల్ 3 నుంచి 13 వరకు జరుగనున్న పదో తరగతి పరీక్షల నిర్వహణకు జిల్లాలో పటిష్టమైన ఏర్పాట్లు చేయాలని కలెక్టర్లను ఆదేశించారు. రాష్ట్ర వ్యాప్తంగా 4 లక్షల 90 వేల మంది విద్యార్థులు 10వ తరగతి పరీక్షలకు హాజరవుతారని, దాదాపు 2 వేల 600 పైగా కేంద్రాల్లో పరీక్షలను నిర్వహిస్తున్నామని తెలిపారు. 10వ తరగతి పరీక్షల్లో గతంలో ఉన్న 11 పేపర్లను ప్రస్తుతం 6 పేపర్లుగా కుదించామని, దీనిపై విస్తృత ప్రచారం కల్పించాలని తెలిపారు. ప్రతి పరీక్షా కేంద్రం వద్ద తప్పనిసరిగా ఏఎన్ఎంలతో మెడికల్ క్యాంపు ఏర్పాటు చేయాలని అన్నారు. పరీక్షల నేపథ్యంలో విద్యార్థులకు రవాణా కోసం ఆర్టీసీ ప్రత్యేక బస్సులు పరీక్షల సమయానికి అనుకూలంగా ఉదయం, మధ్యాహ్నం ఆయా రూట్లలో నడపాలని, ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. వేసవి కాలంలో పరీక్షలు నిర్వహిస్తున్నందున అప్రమత్తంగా ఉండాలని, తాగునీటి సౌకర్యం కల్పించాలని, ప్రతి పరీక్షా కేంద్రంలో సీసీ టీవీలు ఏర్పాటు చేయాలని అన్నారు. విద్యార్థులకు హాల్ టికెట్‌లను వెబ్‌సైట్ బీఎస్ఈ.తెలంగాణ.గావ్.ఇన్‌లో ఉంచడం జరిగిందని, హాల్ టికెట్‌లను డౌన్ లోడ్ చేసుకోవాలని అన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద నిరంతర విద్యుత్ సరఫరా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని, విద్యార్థులకు పరీక్ష హాల్‌లో తాగునీరు అందించాలని, ఫర్నిచర్ ఏర్పాటు చేయాలనీ, అవసరమైన ఇతర మౌళిక సదుపాయాలు కల్పించాలని అన్నారు. 10వ తరగతి పరీక్షా కేంద్రంలోనికి ఏ ఒక్కరు కూడా సెల్‌ఫోన్ తీసుకుని వెళ్లడానికి వీలు లేదని స్పష్టం చేశారు. పరీక్షల సమయంలో విద్యార్థులు అధికంగా మానసిక ఒత్తిడికి గురయ్యే అవకాశం ఉందని, ప్రశాంతంగా పరీక్ష రాసేందుకు ప్రోత్సహించాలని తెలిపారు. ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పీఎస్ మాట్లాడుతూ, జిల్లాలో 54 కేంద్రాలలో 10,699 మంది విద్యార్థులు 10వ తరగతి పరీక్షలకు హాజరు కానున్నారని తెలిపారు. పోలీస్, ఆర్టీసీ, విద్యుత్, తదితర శాఖల అధికారులతో సమన్వయ సమావేశం ఏర్పాటు చేసి అవసరమైన ఆదేశాలు జారీ చేయడం జరిగిందని తెలిపారు. పరీక్షా కేంద్రాల్లో అవసరమైన అన్ని మౌళిక సదుపాయాలు ఏర్పాటు చేశామని, పరీక్ష కేంద్రాల వద్ద పారిశుద్ధ్య నిర్వహణ, తాగునీటి సరఫరా బాధ్యతలను గ్రామ పంచాయతీలకు, మున్సిపాలిటీలకు అప్పగించామని అన్నారు. 10వ తరగతి పరీక్షల కోసం జిల్లాలో కంట్రోల్ రూం ఏర్పాటు చేయనున్నట్లు కలెక్టర్ తెలిపారు. జిల్లా ఎస్పీ డి.ఉదయ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, 54 పరీక్ష కేంద్రాల పరిధిలో 144 సెక్షన్ విధించడం జరుగుతుందని, పరీక్ష కేంద్రాలకు ప్రశ్నపత్రాలను బందోబస్తు ఆధ్వర్యంలో పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. స్ట్రాంగ్ రూమ్ వద్ద బందోబస్తు ఏర్పాట్లు, జవాబు పత్రాల వాల్యూయేషన్ కేంద్రాలలో అవసరమైన పోలీస్ యంత్రాంగాన్ని బందోబస్తును ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్లు ఎన్.నటరాజ్, రిజ్వాన్ బాషా షేక్, ట్రైనీ సహాయ కలెక్టర్ పి.శ్రీజ, జిల్లా విద్యాశాఖ అధికారి టి. ప్రణీత, జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్, పోలీస్, పోస్టల్, విద్యుత్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



సొనాలలో కోటి సంతకాల సేకరణ

నవతెలంగాణ-బోథ్

మండలంలోని సొనాల గ్రామంలో డీఎస్పీ డాక్టర్ విశారధన్ మహారాజ్ ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్రంలో మూడు కోట్ల మంది బీసీ, ఎస్సీ, ఎస్టీల రాజ్యస్థాపనకు డాక్టర్ విశారదన్ మహరాజ్ కోటి మంది సంతకాల సేకరణ కార్యక్రమంలో భాగంగా సొనాల గ్రామంలో బస్టాండ్ ఆవరణలో బుధవారం సంతకాల సేకరణ కార్యక్రమాన్ని చేపట్టారు. అలాగే డాక్టర్ విశారదన్ మహారాజ్ పదివేల కిలోమీటర్ల స్వరాజ్య పాదయాత్రకు సంఘీభావం మద్దతు కొరకు కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని అన్నారు. కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ మెంబర్ మేస్రం భూమన్న, డీఎస్పీ మండల అధ్యక్షుడు గణేష్ మహారాజ్, ఉపాధ్యక్షుడు రమేష్ మహారాజ్, కోటి సంతకాల సేకరణ ఇన్‌చార్జి రఘువీర్ మహారాజ్, నాయకులు భూమన్న మహారాజ్, ఉస్మాన్, పాండు, సంగ్రామ్, భగవత్, రామ్‌నాథ్ పాల్గొన్నారు.

చదువునే ఉన్నత స్థాయి

నవతెలంగాణ-తాంసి

చదువుతోనే ఉన్నత స్థాయిలో ఉంటామని ఏటీడీఓ సీహెచ్ నీహారిక విద్యార్థులకు సూచించారు. బుధవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆశ్రమ హైస్కూల్ పాఠశాలలో నిర్వహించిన వార్షికోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గ్రామసర్పంచ్, జెడ్పీటీసీ హాజరయ్యారు. వారికి పాఠశాల సిబ్బంది విద్యార్థులు స్వాగతం పలికారు. మొదటగా సరస్వతి చిత్రపటానికి జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం వారిని పుష్పగుచ్ఛం అందించి, శాలువాతో సన్మానించారు. విద్యార్థులు పలు దేశ భక్తి పాటలు గోండు పాటలకు అనుగుణంగా నృత్యాలు చేసి అందరినీ ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా ఏటీడీఓ మాట్లాడుతూ చదువుతోనే ఉన్నత స్థాయిలో ఉంటామని తల్లి దండ్రుల కష్టాన్ని వమ్ము చేయకుండా చదువుకొని వారిని మంచిగా చూసుకోవాలని అన్నారు. పదో తరగతి విద్యార్థులు పరీక్షలు ప్రశాంతంగా రాయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ స్వప్న రత్న ప్రకాష్, జెడ్పీటీసీ రాజు, ప్రధానో పాధ్యాయులు ప్రభాకర్, వార్డెన్ స్వప్న, పాఠశాల సిబ్బంది హర్ష వర్ధన్ రెడ్డి, గంగయ్య, దేవన్న, నిరంజన్, పలువురు ఉన్నారు.

గరం గరంగా సర్వసభ్య సమావేశం

నవతెలంగాణ-లోకేశ్వరం

మండల కేంద్రంలో ప్రతి మూడు నెలలకు ఒకసారి నిర్వహించే మండల సర్వసభ్య సమావేశం బుధవారం గరం గరంగా కొనసాగింది. ఎంపీపీ అధ్యక్షతన ప్రారంభమైన సర్వసభ్య సమావేశం ప్రారంభంలోనే సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారులు సమావేశానికి రావడానికి నిర్లక్ష్యం వహించడంపై సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేశారు. గత సమావేశానికి విద్యుత్, అటవీ, విద్యాశాఖ అధికారులు హాజరు కాకపోవడంతో వారు సమావేశానికి హాజరయ్యేంతవరకు సమావేశాన్ని కొనసాగించేది లేదని సభ్యులు పట్టుబట్టారు. దీంతో వారికి నోటీసులు జారీ చేయడంతో పాటు చర్యలు తీసుకుంటామని సంబంధిత శాఖ ఉన్నతాధికారులకు సమాచారం ఇస్తామని ఎంపీడీఓ సాల్మన్ రాజ్ తెలుపడంతో సభ్యులు గత సమావేశాన్ని కొనసాగించారు. కాగా బుధవారం నిర్వహించిన సమావేశానికి మళ్లీ విద్యాశాఖ, అటవీశాఖ అధికారులు హాజరు కాకపోవడంతో సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ, గత సమావేశానికి గైర్హాజరు అయిన అధికారులపై ఏ విధమైన చర్యలు తీసుకున్నారని తెలుపాలంటూ, ఆ శాఖల అధికారులు సమావేశానికి హాజరయ్యేంత వరకు కొనసాగనిచ్చేది లేదంటూ బైటాయించారు. దీనితో కొద్దిసేపు నిలిచిపోయిన మండల సర్వసభ్య సమావేశం అధికారులకు నోటీసులు జారీ చేయడంతో సభ్యులు శాంతించి సమావేశాన్ని కొనసాగించారు.

అకాల వర్షాలకు దెబ్బతిన్న పంట వివరాలు అందజేయాలి



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

అకాల వర్షాలు, వడగళ్ల వానతో దెబ్బతిని పంటలు నష్టపోయిన రైతులకు నష్ట పరిహారం అందించేందుకు పూర్తి వివరాలతో కూడిన సమాచారాన్ని అందజేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి అన్నారు. బుధవారం హైదరాబాద్ నుండి కలెక్టర్లు, వ్యవసాయ అధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ గత మాసంలో అకాల వర్షాలు, వడగండ్ల వానతో పంటలు నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ.10వేల చొప్పున పరిహారం అందించేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని తెలిపారు. నష్టపరిహారం నేరుగా రైతుల ఖాతాల్లో జమచేయడం జరుగుతుందని, అందుకు సంబంధించిన పూర్తివివరాలను సేకరించాలని అన్నారు. వ్యవసాయ శాఖ కార్యదర్శి రఘునందన్ రావు మాట్లాడుతూ 33 శాతం కంటే ఎక్కువ నష్టపోయిన రైతుల పంటలకు పరిహారం అందించడం జరుగుతుందని తెలిపారు. జిల్లా స్థాయిలో కలెక్టర్ల నేతృత్వంలో వ్యవసాయ విస్తరణ అధికారుల ద్వారా పంట నష్టం వివరాలను అందజేయాలని, పూర్తిసమాచారం కొరకు వ్యవసాయ విస్తరణ అధికారులతో సమావేశం నిర్వహించాలని సూచించారు. అనంతరం వ్యవసాయ, ఉద్యాన శాఖ అధికారులతో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పీఎస్ మాట్లాడుతూ, జిల్లాలో బోథ్, నేరడిగొండ మండలాల్లో 2,385 ఎకరాలలో మొక్కజొన్న, జొన్న, గోధుమ, నువ్వులు, కొత్తిమీర, మిర్చి పంటలకు నష్టం జరిగిందని తెలిపారు. ఆయా పంటల క్షేత్ర పరిశీలన, రైతుల బ్యాంకు ఖాతాలు, పూర్తి సమాచారాన్ని నిర్ణిత ప్రొఫార్మాలో సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారులు రెండుమూడు రోజుల్లో సేకరించాలని ఆదేశించారు. వ్యవసాయ విస్తరణ అధికారులు సేకరిస్తున్న వివరాల పర్యవేక్షణకు బోథ్ మండలానికి జిల్లా సహకార అధికారి ఎస్.శ్రీనివాస్, నేరడిగొండ మండలానికి జిల్లా మత్స్య శాఖ అధికారి వై.సాంబశివరావులను పర్యవేక్షకులుగా కలెక్టర్ నియమించారు. ఆయా మండలాల్లో సేకరిస్తున్న సమాచారాన్ని పూర్తివివరాలతో రెండుమూడు రోజుల్లో అందజేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ టెలి కాన్ఫరెన్స్‌లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, ట్రైనీ సహాయ కలెక్టర్ పి.శ్రీజ, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి పుల్లయ్య, సహాయ సంచాలకులు రమేష్, జిల్లా ఉద్యాన శాఖ అధికారి శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.

ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలి

నవతెలంగాణ-సారంగాపూర్

ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని మండల ఇన్‌చార్జీ అల్లోల మురళీధర్‌రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ మండల కన్వీనర్ మాధవ్ రావు లు అన్నారు. బుధవారం మండలకేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో పార్టీ శ్రేణులతో ఏప్రిల్ 4న స్వర్ణ గ్రామంలో నిర్వహించే ఆత్మీయ సమ్మేళనంపై సమీక్ష సమావేశం నిర్వహించారు. పార్కింగ్ స్థలం, కార్య నిర్వహణ ఏర్పాటు చర్చించారు. మండలంలోని ఆయాగ్రంలోని బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని సభను విజయవంతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రైతుబంధు జిల్లా అధ్యక్షులు నల్ల వెంకట్ రామ్‌రెడ్డి, ఎంపీపీ మహిపాల్‌రెడ్డి, జెడ్పీటీసీ రాజేశ్వర్‌రెడ్డి, అడెల్లి పోచమ్మ చైర్మెన్ అయిటి చందు, మార్కెట్ చైర్మెన్ ఆశ్రీత శ్రీనివాసరెడ్డి, సొసైటీ చైర్మెన్లు నారాయణరెడ్డి, మాణిక్ రెడ్డి, వైస్ చైర్మెన్ లక్ష్మీనారాయణ, మాజీ ఏఎంసీ చైర్మెన్ రవీందర్‌రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ రాంరెడ్డి, ఆయాగ్రామల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

పదో తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ

నవతెలంగాణ-ఖానాపూర్

వార్షిక పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు విజేత పాఠశాల పదో తరగతి విద్యార్థులకి అదే పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న సౌజన్య టీచర్ బుధవారం విద్యార్థులకు స్టడీ మెటీరియల్‌ను అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందించిన సౌజన్య టీచర్‌ను అభినందిస్తూ, భవిష్యత్‌లో మరిన్ని మంచి కార్యక్రమాలు చేయాలని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు సౌజన్య టీచర్‌కి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల, ప్రిన్సిపల్ కృష్ణవేణి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నేరాల నియంత్రణకే పోలీసుల కవాతు

నవతెలంగాణ-ముధోల్

పోలీసుల నియంత్రణకే పోలీసుల కవాతు నిర్వహిస్తున్నట్టు ముధోల్ సీఐ వినోద్‌రెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలో పోలీసులు కవాతు నిర్వహించారు. ముధోల్ సీఐ వినోద్‌రెడ్డి ఆధ్వర్యంలో సర్కిల్ పరిధిలోని ఎస్సైలు, ఏఎస్సైలు, స్పెషల్ పార్టీ పోలీస్ సిబ్బంది ప్రధాన వీధుల గుండా నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ పండుగలను ప్రజలందరూ ప్రశాంతమైన వాతావరణంలో నిర్వహించుకోవాలని సూచించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేశామని తెలిపారు. ప్రజలు సైతం తమ వంతు బాధ్యతగా పోలీస్ సిబ్బందికి సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ముధోల్, తానూర్, లోకేశ్వరం, బాసర ఎస్సైలు తిరుపతి, విక్రమ్, సాయికుమార్, మహేష్, ఏఎస్సైలు సుదర్శన బొద్ధ, స్పెషల్ పార్టీ పోలీసులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



పురుగులమందు తాగి యువకుడి ఆత్మహత్య

నవతెలంగాణ-లోకేశ్వరం

మద్యానికి బానిసై పురుగులమందు తాగి యువకుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలోని నగర్ గ్రామంలో చోటుచేసుకుంది. ఎస్సై సాయి కుమార్ తెలిపిన వివరాల ప్రకారం... మండలంలోని నగర్ గ్రామానికి చెందిన షేక్ రహీమ్(35) గత నాలుగు నెలల కింద భార్యతో విడాకులు తీసుకున్నాడు. అదే క్రమంలో మద్యానికి బానిసై మంగళవారం అతిగా మద్యం తాగిన మైకంలో పురుగులమందు తాగి అపస్మారక స్థితిలో పడి ఉండగా గమనించిన కుటుంబ సభ్యులు 108 సహాయంతో భైంసా ఏరియా ఆస్పత్రికి తరలించారు. వైద్యుల సలహా మేరకు మెరుగైన చికిత్స కోసం నిజామాబాద్ తరలించగా చికిత్స పొందుతూ బుధవారం ఉదయం 6:00 గంటల సమయంలో మృతి చెందినట్లు తెలిపారు. కుటుంబ సభ్యులు ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

ఆడబిడ్డలకు అండగా కేసీఆర్ ప్రభుత్వం

నవతెలంగాణ-తాంసి

ఆడబిడ్డలకు అండగా కేసీఆర్ ప్రభుత్వం నిలుస్తోందని ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు అన్నారు.బుధవారం భీంపూర్ మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్‌తో కలిసి కళ్యాణ లక్ష్మి లబ్ధిదారులకు రూ.14లక్షల 1624విలువ గల కళ్యాణలక్ష్మీ చెక్కులను 14 మంది లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ దేశంలో ఆడబిడ్డ పెండ్లి నిధులు అందజేస్తున్న ఏకైక ప్రభుత్వం బీఆర్ఎస్ ప్రభుత్వమని అన్నారు. 75 ఏండ్ల స్వతంత్ర భారతదేశంలో ఎక్కడ కూడా ఇలాంటి పథకాలు అమలు చేయలేదని అన్నారు. ప్రతి నిరుపేద కుటుంబానికి ప్రభుత్వ పథకాలు అందుతున్నాయని అన్నారు. అనంతరం ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ నాగయ్య, ఎంపీపీ రత్న ప్రభ సంతోష్, వైస్ ఎంపీపీ లస్మన్న, జెడ్పీటీసీ సుధాకర్, అధికార ప్రతినిధి మొట్టె కిరణ్ కుమార్ ఉన్నారు.

న్యాక్ ఆధ్వర్యంలో ఉచిత శిక్షణ

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

నేషనల్ అకాడమీ అఫ్ కాన్స్ట్రక్షన్(న్యాక్) ఆధ్వర్యంలో ఎస్సీ నిరుద్యోగ యువతీ, యువకులకు ఆదిలాబాద్ న్యాక్ ఆధ్వర్యంలో సేఫ్టీ కన్స్ట్రక్షన్ గురించి ఉచిత శిక్షణతో పాటు ఉపాధి కల్పిస్తున్నట్లు జిల్లా ఇన్స్‌పెక్టర్ ద్యావంత్ రమేష్ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. బీఈ, బీటెక్ (సివిల్, మెకానికల్, ఎలక్ట్రికల్ అండ్ ఎన్విరాన్‌మెంటల్ ఇంజనీరింగ్) డిప్లొమా చదివినవారు. లేదా ఏదైనా డిగ్రీ ఉన్నవారు అర్హులని అన్నారు. ఈ శిక్షణ ఆరు నెలలపాటు ఉంటుందని శిక్షణ అనంతరం సర్టిఫికెట్‌తో పాటు ప్లేస్‌మెంట్ అవకాశం కల్పిస్తామని పేర్కొన్నారు. ఆసక్తి గల నిరుద్యోగులు ఏప్రిల్ 3వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవాలని 4వ తేదీ నుండి శిక్షణ ప్రారంభం అవుతుందని తెలిపారు. శిక్షణ సమయంలో ఉచిత హాస్టల్, భోజన వసతి సౌకర్యం ఉందన్నారు. పూర్తి వివరాలకు రమేష్ 9866565156 రవి కుమార్, 9247440625 నెంబరును సంప్రదించాలని సూచించారు.

ప్రభుత్వ డిగ్రీ కళాశాల అడ్మిషన్‌లపై అవగాహన



నవతెలంగాణ-ఉట్నూర్

స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మొదటి సంవత్సరంలో అడ్మిషన్‌ల కోసం కళాశాల యాజమాన్యం బుధవారం మండల కేంద్రంలోని శ్రీ పూలాజీబాబా జూనియర్ కళాశాల, ఏఆర్ఎస్ కళాశాల, చైతన్య జూనీయర్ కళాశాలల విద్యార్థులకు కరపత్రాలను పంపిణీ చేసి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ముచ్చ స్వామి, తెలుగు ఆధ్యాపకురాలు డాక్టర్ సంగీత మాట్లాడుతూ ఇంటర్ ద్వితీయ సంవత్సర పరీక్షలు ముగిసినందున విద్యార్థులకు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అడ్మిషన్లు పొందాలని సూచించారు. ప్రయివేట్ విద్యకు దీటుగా ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యా బోధన అందించడం జరుగుతుందని అన్నారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అడ్మిషన్లు పొందే విద్యార్థులకు బాలబాలికలకు వేరు వేరుగా ప్రత్యేక వసతి గృహాలు సైతం ఉన్నాయని తెలిపారు. తమ కళాశాలలో విద్యార్థులను చదవుతో పాటుగా ఆట పాటల్లో రాణించేందుకు ప్రత్యేకంగా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. అడ్మిషన్లు పొందే విద్యార్థులు నేరుగా కళాశాలకు వచ్చి సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఆధ్యాపకులు శ్రావణి, రవీందర్, రాజ్‌కుమార్, రాజశేఖర్, శ్రీనివాస్, తిరుపతి, దేవన్న, జావిద్, సుధాకర్, శ్వేతా, జోహరా ఫాతీమా ఉన్నారు.

ప్రశాంతంగా ముగిసిన ఇంటర్ పరీక్షలు

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

ఇంటర్మీడియట్ పరీక్షలు ఆదిలాబాద్ జిల్లాలో ప్రశాంతంగా ముగిశాయి. బుధవారం జరిగిన సెకండ్ ఇయర్ (కెమిస్ట్రీ, కామర్స్) పరీక్షకు 558 మంది విద్యార్థులు గైర్హాజరైనట్లు జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి రవీందర్ తెలిపారు. మొత్తం 8,723 మందికి గాను 8,165 మంది విద్యార్థులు హాజరయ్యారు. ఈ నెల 15 నుండి పరీక్షలు ప్రారంభం అవ్వగా 29వ తేదీ వరకు ప్రశాంత వాతావరణంలో కొనసాగాయి. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. పరిక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేసి పోలీస్ బందోబస్తు చేపట్టారు. ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు పరీక్షలు జరిగాయి. పరిక్ష ప్రారంభంలో కొందరు విద్యార్థులు ఆలస్యంగా రావడంతో నిబంధనల ప్రకారం లోపలికి అనుమతించలేదు. కాగా విద్యార్థులకు పరీక్షలు ముగియడంతో పరీక్ష అనంతరం పరీక్ష కేంద్రాల నుండి ఉత్సాహంగా బయటికి వచ్చారు. తమ స్నేహితులతో పరీక్ష కేంద్రాల వద్ద ఆనందంగా గడిపారు.

సొనాలలో ఘనంగా సామ్రాట్ అశోక్ చక్రవర్తి జయంతి

నవతెలంగాణ-బోథ్

మండలంలోని సోనాల గ్రామంలో సామ్రాట్ అశోక్ చక్రవర్తి 2327వ జయంతిని బుధవారం బస్టాండ్ ఆవరణలో ఘనంగా నిర్వహించారు. సామ్రాట్ అశోక్ చక్రవర్తి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ సంఘం మండల ప్రధాన కార్యదర్శి బత్తుల రమేష్ మాట్లాడుతూ భారతదేశ మొదటి సామ్రాజ్యంలో మౌర్య సామ్రాజ్యంలో అశోకుని పాలన స్వర్ణ యుగంలో పరిపాలించడం జరిగిందన్నారు. అలాగే ఆయన చేసిన సేవలను గుర్తు చేశారు. కార్యక్రమంలో జాతీయ బౌద్ధ మహాసభ బోథ్ మండల అధ్యక్షుడు అమృత్ రావు పాటిల్, పార్టీ ప్రధాన కార్యదర్శి సోమన్న, నాయకులు పంచాక్షరి, భీమ్ మహేష్, రాజా, రామ్ రాజు, అశోక్, పాల్గొన్నారు.

కంటి వెలుగును ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-బోథ్

కంటి వెలుగు పథకాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ తుల శ్రీనివాస్ అన్నారు. మండలంలోని సొనాల గ్రామపంచాయతీలో కంటి వెలుగు కార్యక్రమాన్ని ఆయన చేతుల మీదుగా బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ మండలంలోని 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ కంటి పరీక్ష చేయించుకుని అవసరమైన వారికి కండ్లాద్దాలు రాష్ట్ర ప్రభుత్వం పంపిణీ చేయడం జరుగుతుందని అన్నారు. అలాగే గత ప్రభుత్వం ఎన్నడూ లేని విధంగా తెలంగాణ ప్రభుత్వం ఎన్నో పథకాలను అమలు చేస్తోందని అన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ చెట్లపల్లి సదానందం డాక్టర్ నవీన్‌రెడ్డి, సిబ్బంది మనోహర్, రాజు, లింగారెడ్డి పాల్గొన్నారు.

పిల్లలు తాము ఎంచుకున్న రంగంలో రాణించాలి

- జిల్లా ప్రధాన న్యాయమూర్తి సునీత



నవతెలంగాణ-ఆదిలాబాద్ టౌన్

పిల్లల అభిప్రాయాలను, అభిరుచులను గుర్తించి వారు ఎంచుకున్న రంగాల్లో రాణించేలా తల్లిదండ్రులు వెన్నుతట్టి ప్రోత్సహించాలని జిల్లా కోర్టు ప్రధాన న్యాయమూర్తి ఎంఆర్.సునీత అన్నారు. బుధవారం సాయంత్రం జిల్లాకేంద్రంలోని పాతహౌసింగ్ బోర్డు కాలనీలోని శ్రీసరస్వతి శిశుమందిర్ హైస్కూల్ 55వ వార్షికోత్సవ వేడుకలకు ఆమె ముఖ్యఅతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. తల్లిదండ్రులు పిల్లలపై ఎలాంటి ఒత్తిడి తీసుకు రావద్దని, తమ సొంత అభిప్రాయాలను వారిపై రుద్దవద్దని సూచించారు. లక్ష్యాలను ఎంచుకుని ఆ దిశగా సాధన చేయాలని, విజయతీరాలను చేరుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ గోల్డెన్ జూబ్లీ వేడుకలలో జిల్లా న్యాయసేవా అధికార సంస్థ కార్యదర్శి క్షమా దేశ్‌పాండే, డీఈఓ ప్రణీత, శ్రీ సరస్వతీ విద్యాపీఠం సంఘటన మంత్రి శ్రీనివాసరావు, పాయల్ శంకర్, సుహాసినిరెడ్డి, కంది శ్రీనివాసరెడ్డి విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఒత్తిడి లేకుండా పరీక్షలు రాయాలి

నవతెలంగాణ-నార్నూర్

పదో తరగతిలో చదువుతున్న విద్యార్థులు ఒత్తిడి లేకుండా ప్రశాంతంగా పరీక్షలు రాయాలని దివ్యశ్రీ ఫౌండేషన్ చైర్మెన్ ధారావత్ ప్రవీణ్ నాయక్ అన్నారు. బుధవారం దివ్యశ్రీ ఫౌండేషన్ అధ్వర్యంలో భీంపూర్, గాదిగూడ, ఝరి, నార్నూర్, తాడిహత్నూర్ గ్రామాల్లోని జిల్లా పరిషత్ పాఠశాల ఆశ్రమ పాఠశాలలో చదువుతున్న పదో తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్‌లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు పట్టుదలతో చదివి ఉన్నత శిఖరాలకు అధిరోహించాలని అన్నారు. ప్రణాళిక, పట్టుదలతో చదివి అనుకున్న మార్కులు సాధించి పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. కార్యక్రమంలో ఎంఈఓ ఆశన్న, దివ్యశ్రీ ఫౌండేషన్ సభ్యులు సురేష్, మెస్రం జైతు పటేల్, మెస్రం చిన్ను పటేల్, రోహిదాస్, మధు, నవీన్, రాజు నాయక్, మారుతి, యశ్వంత్, ముకుంద్ రావ్, శ్రీసేవాదాస్ స్కూల్ కరెస్పాండెంట్ జాదవ్ ఉమాజీ, ఆయా పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

హనుమాన్ ఆలయాన్ని రక్షించాలి

నవతెలంగాణ-ముధోల్

హనుమాన్ ఆలయాన్ని రక్షించాలని ముధోల్ మాజీ జెడ్పీటీసీ లక్ష్మీ నర్సాగౌడ్ ఒక ప్రకటనలో కోరారు. మండలంలోని తరోడ గ్రామంలోని హనుమాన్ దేవాలయం చాలా పురాతన దేవాలయం. దీనికి వందల సంవత్సరాల చరిత్ర ఉందని తెలిపారు. దీనికి సంబంధించి ఇనాం భూములు కూడా ఉన్నాయని తెలిపారు. అయితే ఎన్‌హెచ్161రోడ్డు విస్తరణలో భాగంగా హనుమాన్ ఆలయాన్ని తీసివేయాలని సంబంధిత కాంట్రాక్టర్, అధికారులు పేర్కొన్నారు. గతంలో ఇట్టి విషయంపైన జిల్లా కలెక్టర్, రెవిన్యూ అధికారులకు, దేవాదాయ శాఖ అధికారులకు గ్రామ సర్పంచ్ శ్వేతా రవి కిరణ్ గౌడ్, ఎంపీటీసీ బండారి గంగాధర్, కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేసి వివరించారు. అయిన ఎటువంటి సమాచారం లేదని అన్నారు. ఒకవేళ మందిరం తీస్తే గ్రామస్తులు ఆందోళన చేసే పరిస్థితి ఉందని పేర్కొన్నారు. అధికారులు స్పందించి మందిరాన్ని కాపాడి అవసరం అయితే పై ఓవర్ బ్రిడ్జి నిర్మించాలని లేని పక్షంలో మందిరం తీయకుండ అడ్డుకుంటామని స్పష్టం చేశారు.

విద్యార్థులకు ప్యాడ్‌లు, పెన్నులు పంపిణీ

నవతెలంగాణ-బేల

మండలంలోని సిర్సన్న ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు బుధవారం సిర్సన్న రెడ్డి సంఘం, పాఠశాల విద్యాకమిటీ చైర్మెన్ దీపక్ గౌడ్ సహకారంతో పదో తరగతి విద్యార్థులకు పరీక్షల కోసం పాడ్‌లు, పెన్నులు, స్కేల్స్, వాటర్ బాటిల్స్ పంపిణీ చేశారు.



మహా అన్నదానానికి ఎమ్మెల్యే విరాళం

నవతెలంగాణ-ఖానాపూర్

ఖానాపూర్ పట్టణంలోని శ్రీరాంనగర్ కాలనీలోని శ్రీ సీతారామాంజనేయ దేవాలయంలో జరిగే శ్రీరామనవమి మహా అన్నదానానికి ఎమ్మెల్యే రేఖా నాయక్ రూ.20వేలు విరాళాన్ని ప్రకటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేఖా నాయక్ అందజేసిన విరాళాన్ని మున్సిపల్ చైర్మెన్ అంకం రాజేందర్ బుధవారం ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో జన్నారపు శంకర్, పరిమి సురేష్, కోఆప్షన్ మెంబర్ బండారి కిషోర్, డైరెక్టర్ కొక్కుల ప్రదీప్, బీఆర్ఎస్ నాయకుడు వీడీసీ అధ్యక్షుడు సతీష్‌రావు, ఖానాపూర్ ఆర్‌బీఎస్ అధ్యక్షుడు డబ్బా, శ్రీనివాస్, 4వ వార్డు ఇన్‌చార్జీ సల్ల చంద్రవాస్, పార్టీ సీనియర్ నాయకులు జనార్దన్, నాయకులు పాదం రాకేష్, మణికంఠ, సురేందర్, రవి, రాజేశ్వర్ పాల్గొన్నారు.